



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 285 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 21 జూన్ 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :285 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 21 JUNE 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## భారత్ దెబ్బకు విలవిల... ఒప్పుకున్న పాకిస్థాన్ ఉప ప్రధాని



- భారత దాడుల వల్లే కాల్పుల విరమణ కోరామన్న పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్
- రావల్పిండి, పంజాబ్‌లోని రెండు పాక్ వాయుసేన స్థావరాలపై భారత్ దాడులు
- సౌదీ అరేబియా, అమెరికా జోక్యంతో కాల్పుల విరమణకు పాక్ అభ్యర్థన

పెన్ పవర్ డెస్క్:గత నెలలో భారత్‌తో కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవడానికి తామే చొరవ చూపాల్సి వచ్చిందని పాకిస్థాన్ ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా వివరాలు

## 60 యుద్ధ విమానాలతో ఇరాన్ లో నిప్పుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్... వందలమంది మృతి



- ఇరాన్‌లోని పలు సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ భారీ వైమానిక దాడులు
- అణు కార్యక్రమంతో సంబంధమున్న ఎస్పీఎన్‌డీ సంస్థ ప్రధాన లక్ష్యం
- 60కి పైగా యుద్ధ విమానాలతో క్షిపణి తయారీ కేంద్రాలపై బాంబుల వర్షం
- టెహ్రాన్‌లోని ఎస్పీఎన్‌డీ ప్రధాన కార్యాలయం ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ప్రకటన
- ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌లో 639 మంది మృతి చెందినట్లు సమాచారం

పెన్ పవర్ డెస్క్:ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఇరాన్‌లోని కీలక సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ శుక్రవారం రాత్రి భీకర వైమానిక దాడులకు పాల్పడింది. 60 యుద్ధ విమానాలతో ఇరాన్ లోని లక్ష్యాలపై నిప్పులు చెరిగింది. ముఖ్యంగా, ఇరాన్ అణు కార్యక్రమంతో సంబంధం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న డిఫెన్సివ్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ సంస్థ (ఎస్పీఎన్‌డీ) ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో దాదాపు 639 మంది మరణించినట్లు ప్రాథమిక సమాచారం. వివరాలు

## ఆంగ్ల భాషపై అమిత్ షా వ్యాఖ్యలు.. స్పందించిన రాహుల్ గాంధీ

- ఆంగ్ల భాష నేర్చుకోవడం అవమానకరం కాదన్న రాహుల్ గాంధీ
- ప్రపంచంతో పోటీ పడాలంటే ఆంగ్లం తప్పనిసరి అని స్పష్టీకరణ
- విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని వెల్లడి
- పేద విద్యార్థుల ఉన్నతి బీజేపీ, ఆర్ఎస్ఎస్ లకు ఇష్టం లేదని విమర్శ
- మాతృభాషలతో పాటు ఆంగ్ల విద్య అవసరమని సూచన

వివరాలు



## జగన్ పర్యటన సందర్భంగా మృతి చెందిన సింగయ్య కుటుంబానికి రూ. 10 లక్షల చెక్ అందించిన అంబటి

- సింగయ్య కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నేతలు అంబటి, మోదుగుల
- సింగయ్య మృతిని కూటమి ప్రభుత్వం రాజకీయం చేస్తోందన్న అంబటి
- కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని పార్టీ నేతల హామీ



పెన్ పవర్ డెస్క్:పల్నాడు జిల్లాలో వైసీపీ అధినేత జగన్ పర్యటన సందర్భంగా జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ఆ పార్టీ కార్యకర్త మృతిచెందడం విషాదాన్ని నింపింది. వెంగళాయపాలెం గ్రామానికి చెందిన సింగయ్య అనే కార్యకర్త ఈ ప్రమాదంలో మరణించారు. ఈ దురదృష్టకర సంఘటన నేపథ్యంలో, వైసీపీ సీనియర్ నేతలు సింగయ్య కుటుంబాన్ని పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వివరాలు 11లో..

# యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం

- నేడు11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, రాష్ట్రవ్యాప్త వేడుకలకు పిలుపు
- విశాఖ ఆర్కే బీచ్‌లో ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు హాజరు
- యోగాతో శారీరక, మానసిక ఒత్తిడి దూరమవుతుందన్న చంద్రబాబు
- వాడవాడలా యోగా సాధనతో చరిత్ర సృష్టిద్దామని పిలుపు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో నేడు (జూన్ 21) జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు ప్రజలకు పిలుపునిచ్చారు. విశాఖపట్నం ఆర్కే బీచ్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా యోగా సాధనలో



సరికొత్త రికార్డు సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు.

**యోగా - మన సంస్కృతి, మన ఆరోగ్యం**

యోగా మన ప్రాచీన సంస్కృతిలో భాగమని, అది మనకు లభించిన అమూల్యమైన సంపద అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. శారీరక, మానసిక ఒత్తిళ్లను తగ్గించడంలో వివరాలు 11లో..



## అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడడం కూడా నేరమే... అది మర్చిపోవద్దు

- అప్రజాస్వామికంగా మాట్లాడే వారిని ప్రజలు గమనించాలని పవన్ సూచన
- మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందన
- సినిమా డైలాగులు నిజ జీవితంలో కుదరవని హితవు
- అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిక
- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం
- రౌడీ షీట్లు తెరిచి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అణచివేస్తామన్న పవన్

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో అప్రజాస్వామికంగా వ్యవహరించేవారిని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిని ఉపేక్షించబోమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అటువంటి వారిని ప్రజలు నిశితంగా గమనించాలని, అసాంఘిక శక్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన హెచ్చరించారు. వైసీపీ అధినేత జగన్ సినిమా డైలాగులతో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పవన్ కల్యాణ్ గురువారం మీడియా ద్వారా స్పందించారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలను కట్టడి చేయకపోగా, వాటిని సమర్థించేలా మాట్లాడే వారి నేరపూరిత ఆలోచనలను ప్రజలు గమనించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమేనన్న విషయాన్ని ఎవరూ మరచిపోరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అందరూ సంయమనం పాటించాలని, రెచ్చగొట్టే వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.సినిమాల్లో చెప్పే డైలాగులు సినిమా హాళ్ల వరకే బాగుంటాయని, వాటిని నిజ జీవితంలో అమలుచేస్తామంటే ప్రజాస్వామ్యంలో కుదరదని ఆయన హితవు పలికారు. చట్టం, నియమ నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాల్సిందేనని నొక్కిచెప్పారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని, బాధ్యతాయుతమైన వివరాలు

# చంద్రబాబు తలచుకుంటే జగన్ రెండు నిమిషాల్లో జైల్లో ఉంటారు

- టీడీపీ ప్రభుత్వానికి కక్ష సాధింపు ఉద్దేశం లేదన్న మంత్రి లోకేశ్
- సాక్ష్యాలుంటే జగన్‌తో సహా ఎవరినీ వదిలిపెట్టబోమని స్పష్టీకరణ
- మద్యం, వివేకా హత్య కేసుల్లో జగన్ ప్రమాణం చేస్తారా అని సవాల్
- ప్రధాని మోదీతో భేటీపై తొలిసారి పెదవి విప్పిన మంత్రి నారా లోకేశ్
- సూపర్ సిక్స్ హామీల అమలు, రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యం



పెన్ పవర్ డెస్క్:మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. మద్యం కుంభకోణంలో జగన్‌కు ఒక్క పైసా కూడా ముట్టలేదని దేవుడిపై ప్రమాణం చేయగలరా అని బహిరంగ సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు ఉండవని చెబుతూనే, గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

**జగన్‌కు లోకేశ్ సూటి సవాల్**

మద్యం కుంభకోణంపై జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "మద్యం వ్యాపారంలో ఒక్క పైసా కూడా తినలేదని జగన్ దేవుడి మీద ప్రమాణం చేయాలి. ఇదే నా సవాల్. గతంలో వివేకా హత్య కేసులో మా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని నేను ప్రమాణం చేస్తానని, మీరు కూడా రావాలని అలిపిరిలో సవాలు విసిరితే జగన్ పారిపోయారు" అని గుర్తుచేశారు. చంద్రబాబు నిజంగా కక్ష సాధించాలనుకుంటే రెండు నిమిషాలు పట్టదని, కానీ తాము విధానాల ప్రకారమే వెళ్తామని, ప్రజలు వివరాలు 11లో..

## ఇంగ్లీష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజు ఎంతో దూరం లేదు

- అమిత్ షా సంచలన వ్యాఖ్యలు
- ఆంగ్లం వలసవాద బానిసత్వానికి చిహ్నమన్న అమిత్ షా
- కొన్నాళ్లకు ప్రజలే ఆంగ్లాన్ని తిరస్కరిస్తారని జోస్యం
- స్థానిక భాషలతోనే భారతీయ సంస్కృతి, వారసత్వాలకు గుర్తింపు అని వ్యాఖ్య



వివరాలు 11లో..

## విశాఖలో గవర్నర్‌తో మంత్రి లోకేశ్ భేటీ... 'యోగాంధ్ర'కు సర్వం సిద్ధం

- ప్రపంచ యోగా దినోత్సవం కోసం విశాఖకు గవర్నర్ అబ్దుల్ నజీర్
- గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి నారా లోకేశ్
- పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి 'యువగళం' పుస్తకం అందజేత
- నేడు విశాఖలో 5 లక్షల మందితో 'యోగాంధ్ర' కార్యక్రమం
- ప్రపంచ రికార్డు లక్ష్యంగా ఏపీ ప్రభుత్వ భారీ ఏర్పాట్లు
- 'యోగాంధ్ర'కు హాజరుకానున్న ప్రధాని నరేంద్ర మోదీ

వివరాలు 11లో..



## 'యోగాంధ్ర'తో ప్రపంచం ఏపీ వైపు చూస్తోంది... కూటమి నేతలను అభినందించిన మోదీ

- (జూన్ 21) విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం
- విశాఖ చేరుకున్న ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికిన చంద్రబాబు, పవన్, లోకేశ్
- ఏపీ నేతల సమష్టి కృషి ప్రశంసనీయమన్న ప్రధాని మోదీ

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్న 'యోగాంధ్ర' కార్యక్రమం ఏర్పాట్లపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విశాఖ ఎంపీ భరత్‌లతో ప్రధాని ప్రత్యేకంగా సమావేశమై చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని, దీని ద్వారా ప్రపంచం ఏపీ వైపు చూసేలా చేశారని వివరాలు 11లో..



# ఎడిటర్ వ్యూ

## ఏపీలో రప్పా రప్పారాజకీయం..

### సిల్వర్ స్క్రీన్ పై నుంచి పొలిటికల్ డైలాగుల్లా మారి?

ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం రాజకీయాలు ప్రతి రోజూ హీటెక్కుతున్నాయి. ఎన్నికలయి ఏడాది పూర్తి కాక ముందే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం మొదలయింది. 2019లో టీడీపీ పార్టీ ఓడిపోయినప్పుడు కూడా ఇంతే.ఏడాదిలోనే అప్పుడు కూడా రాజకీయాలు వేడెక్కాయి. ఎన్నికల వరకూ కొనసాగాయి. ఇప్పుడు కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి పల్నాడు జిల్లా పర్యటనతో మరింత హీటెక్కాయి. రప్పా రప్పా రాజకీయాలు నడుస్తున్నాయి. పుష్ప సినిమాలో డైలాగులు నేరుగా పొలిటికల్ స్క్రీన్ పై ప్రత్యక్ష్యమవుతున్నాయి. మాటల యుద్ధం మొదలయింది. ఇద్దరు ఎవరికి వారు తగ్గేదిలేదు అన్నట్లుగానే చంద్రబాబు, జగన్ వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా యువతను ఆకట్టుకునేందుకు ఇలాంటి నినాదాలతో నేతలు ముందుకు వెళుతున్నారా? అన్నఅనుమానం అందిరిలోనూ కలుగుతుంది.

**సోషల్ మీడియావార్...**

జగన్ పల్నాడు జిల్లాలో పర్యటనలో ఇద్దరు మరణించారని, వారి మృతి జగన్ కారణమని టీడీపీ నేతలు అంటున్నారు. అయితే 2024 ఎన్నికలకు ముందు కందుకూరులో,గుంటూరులో తొక్కిసలాట జరిగి పదుల సంఖ్యలో అమాయకులు మరణించిన విషయాన్ని వైసీపీ నేతలు తమ సోషల్ మీడియా పోస్టుల ద్వారా గుర్తు చేస్తున్నారు. నాడు ఇరుకు సందుల్లో పెట్టి జనం వచ్చారని నమ్మించే ప్రయత్నం చేయబట్టే కందుకూరులో అంత మంది మరణించడానికి కారణమని నాడు అధికారంలో ఉన్న వైసీపీ చెప్పి రాష్ట్రమంతటా సభలు, సమావేశాలపై ఆంక్షలు విధిస్తే, నేడు జగన్ పర్యటనపై ఆంక్షలు విధిస్తూ మూడు వాహనాలకు, వందమందికిమించి వెళ్లడానికి వీలు లేదని చెబుతోంది.

**అధికారంలో ఎవరున్నా...**

నాడు జగన్ అయినా నేడు చంద్రబాబు అయినా ఒకటే లక్ష్యం. సభలకు, సమావేశాలకు, పర్యటనలకు ఎక్కువ మంది జనం వచ్చినట్లు కనపడితే అది సామాన్య ప్రజలపై ప్రభావం పడుతుందేమోనన్న ఆందోళన కట్టడి చేయడానికి కారణమంటున్నారు. ప్రధానంగా ప్రధాన మీడియా మరుగున పడిపోయి సోషల్ మీడియా విస్తృతంగా పెరిగిన నేటి కాలంలో పర్యటనలకు హైప్ రావడం ఇష్టం లేకనే ఇలాంటి అనవసర ఆంక్షలు పెడుతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. నాడు జగన్ ఏపీలో రాజకీయ సభలు, సమావేశాలకు ఏకంగా ఒక జీవోను విడుదల చేశారు. దానిపై అప్పట్లో చంద్రబాబు న్యాయపోరాటం చేశారు.నేడు చంద్రబాబు ప్రభుత్వంలో కూడా అదేరకమైన ఆంక్షలు విధిస్తుండటంతో ఏపీ పాలిటిక్స్ నిజంగానే రప్పా రప్పాగానే నడుస్తున్నాయంటున్నారు. ఇద్దరిలో ఎవరూ సుద్దపూసలు కాదు. పుణ్యాత్ములు కాదన్నది సామాన్యుల మాటగా వినిపిస్తుంది.

**తప్పు కాదన్న జగన్.. తప్పేనన్న బాబు...**

ఇక వైసీపీ అధికారంలోకి రాగానే జాతరలో పొట్టేళ్లను నరికినట్లు రప్పారప్పా నరికేస్తామంటూ జగన్ పల్నాడు పర్యటనలో ఫ్లెక్సీలు వెలిశాయి.అయితే ఆ ఫ్లెక్సీపట్టుకుంది గతంలో టీడీపీ కార్యకర్త అని వైసీపీనేతలు చెబుతున్నారు. అసలు రప్పా రప్పా అంటూ పుష్పసినిమాడైలాగు చెబితే తప్పేంటి.. అడ్డంగా తల అటు ఇటూ ఊపినా కేసులు పెట్టడం కామన్ అయిందని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించారు. ఇదేమి రాజకీయం అంటూ ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కౌంటర్ ఇస్తూ నాయకులకు హుందాతనం ఉండాలని, ఒకవైపు యోగా దే వేడుకలు జరుగుతుంటే మరికొందరు రప్పా రప్పా అంటున్నారన్నానిఎద్దేవా చేశారు. ఒకప్పుడు ఊళ్లలో గ్రామ దేవతలకు పొట్టేళ్లను బలి ఇచ్చేటప్పుడు రప్పా రప్పా అనేవారని, ఇష్టానుసారంగా టెర్రరిజం క్రియేట్ చేస్తే ఊరుకోబోమని చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. దీంతో మొత్తం మీద ఏపీలో రప్పా రప్పారాజకీయం ఎటువైపు దారి తీస్తుందోచూడాలి.

# ఒక భూమి, ఒక ఆరోగ్యం : యోగాతోనే సాధ్యం






**నేడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం**

2025 అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంగా, ప్రధాని నరేంద్ర మోదీ మార్చి 31న "మనకి బాత్"లో ప్రకటించిన థీమ్ "ఒక భూమి, ఒక ఆరోగ్యం" వ్యక్తిగత ఆరోగ్యమే కాదు, పర్యావరణ ఆరోగ్యాన్ని కూడా సమంగా నిలబెడుతున్నదిగా నిలుస్తోంది. ఈ సందేశం మన ఆరోగ్యం, ప్రకృతితో గల అనుబంధాన్ని గుర్తు చేస్తోంది.

**భగవద్గీతలో శ్రీకృష్ణుని మాటలు:**

"అనన్యాశ్చింతయంతో మాం ఏ జనాః పర్యుపాసతే, తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం" అర్థం ఏమిటంటే, పరమాత్మను ఆశ్రయించినవారి యోగక్షేమాలను స్వయంగా తానే నిర్వహిస్తాడు.ఈ రెండు లక్ష్యాలైన యోగం మరియు క్షేమం కలిసినప్పుడే జీవితం సార్థకమవుతుంది. యోగం మనకు సాధనను, ఆత్మనిర్మాణాన్ని ఇస్తే, క్షేమం దానిని నిలబెట్టే శక్తిని ఇస్తుంది.

**నేటి కాలానికి అన్వయము:**

డిజిటల్ ప్రపంచంలో, మనిషి విభిన్నమైన అలవాట్లతో జీవన విధానాలను మరచిపోతున్నాడు. ఇలాంటి సమయంలో యోగక్షేమం పట్ల చైతన్యం కలిగి ఉండటం అత్యంత అవసరం. "యోగం" మనల్ని నిలబెట్టే "శక్తి" అయితే, "క్షేమం" మనకు ఆశ్రయం కలిగించే "రక్షణ కవచం".

**యోగా పితా మహుడు:**

యోగాకు ఎంతో ప్రాచీన చరిత్ర ఉంది. ఋగ్వేదం, పౌరాణిక పుస్తకాలలో కూడా యోగా గురించి ప్రస్తావించబడింది. సింధు నాగరికత కాలం నాటికే యోగా ఆచరణలో ఉన్నట్లు ఆధారాలు లభ్యమయ్యాయి. పతంజలి యోగాసనాలను ఒక చోట చేర్చి యోగాకు ఒక రూపునిచ్చాడు. అందుకే పతంజలిని "యోగా పితా మహుడి"గా అభివర్ణిస్తారు. కొద్దిపాటి మార్పులు చేర్పులతో పలు విధానాలు ప్రాచుర్యంలోకి వచ్చాయి. భారతీయ జీవన విధానంలో భాగమైన యోగా ఇప్పుడు ప్రపంచవ్యాప్తమైంది.

**ఐక్యరాజ్యసమితి:**

దాని సార్వత్రిక ఆకర్షణను గుర్తించి, 2014 డిసెంబర్ 11న, ఐక్యరాజ్యసమితి 69/131 తీర్మానం ద్వారా జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది .

అంతర్జాయ యోగా దినోత్సవాన్ని ఏర్పాటు చేసే ముసాయిదా తీర్మానాన్ని భారతదేశం ప్రతిపాదించింది మరియు రికార్డు స్థాయిలో 175 సభ్య దేశాలు ఆమోదించాయి. ఈ ప్రతిపాదనను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జనరల్ అసెంబ్లీ 69వ సెషన్ ప్రారంభోత్సవంలో తన ప్రసంగంలో ప్రవేశపెట్టారు, దీనిలో ఆయన ఇలా అన్నారు: "యోగా మన ప్రాచీన సంప్రదాయం నుండి వచ్చిన అమూల్యమైన బహుమతి. యోగా మనస్సు మరియు శరీరం, ఆలోచన మరియు చర్య యొక్క ఐక్యతను కలిగి ఉంటుంది. మన ఆరోగ్యానికి మరియు మన శ్రేయస్సుకు విలువైన సమగ్ర విధానం. యోగా కేవలం వ్యాయామం గురించి కాదుబీ ఇది మీతో, ప్రపంచంతో మరియు ప్రకృతితో ఏకత్వ భావాన్ని కనుగొనడానికి ఒక మార్గం."

**యోగసాధన:**

యోగా సాధన వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం అంతర్జాతీయ యోగా దినోత్సవ లక్ష్యం.ఈ పది సంవత్సరాలలో యోగ ప్రపంచ వ్యాప్తంగా మార్పును తీసుకు వచ్చింది.ప్రపంచ వ్యాప్తంగా యోగ సాధనలో ఒక కొత్త ధోరణిని గమనించవచ్చు. యోగను సాధన చేసే ధోరణి యూరోప్ లోని పలు దేశా లలో శరవేగంగా విస్తరిస్తున్నది. ప్రస్తుతం జర్మనీలో దాదాపు ఒకటిన్నర కోట్ల మంది యోగ సాధకులుగా మారిపోయారు.



**యోగ పై పరిశోధన:**

2015లో తుర్క్ మెనిస్తాన్ లో ఒక యోగ సాధన కేంద్రం ప్రారంభమైంది యోగ అక్కడ ఎంతగానో ప్రజాదరణకు నోచుకొన్నది. తుర్క్ మెనిస్తాన్లో ప్రభుత్వ వైద్య విశ్వవిద్యాలయంలో యోగ ప్రధానమైన చికిత్స పద్ధతిని చేర్చడమైంది. సౌదీ అరేబియా అయితే యోగను విద్య వ్యవస్థలోకి ప్రవేశపెట్టడమైంది. మంగోలియాలో మంగోలియన్ యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక యోగ పాఠశాలలు నడుస్తు న్నాయి. ప్రపంచం అంతటా ప్రధాన సంస్థలు, విశ్వవిద్యాలయాలు యోగ పై పరిశోధనలను నిర్వహించడంతో పాటు పరిశోధన పత్రాలను కూడా ప్రచురిస్తున్నాయి.

**అత్యంత గొప్పదైన శక్తి:**

యోగ ఒక్క క్రమశిక్షణయే కాకుండా అది ఒక విజ్ఞాన శాస్త్ర మనికూడా చెప్పాలి. ఒక అంశం పైన దృష్టిని కేంద్రీకరించడం అనేది మానవ మస్తిష్కానికి ఒక పెద్ద సవాలుగా నిలుస్తోంది. దీనికి సైతం ఒక సమాధానాన్ని యోగ అందిస్తుంది. మానవ మేధకు ఉన్న అత్యంత గొప్పదైన శక్తి ఏకాగ్రత అని మనకు తెలుసు. ఈ సామ ర్థ్యాన్ని కూడా యోగ ద్వారాను, ధ్యానం ద్వారాను పెంపొందింప చేసుకోవచ్చు. ఈ కారణంగా యోగను ఉద్యోగులకు ఏకగ్రత పెరగ టానికి మానసిక వత్తిడిని నుంచి ఉపశమనం పొందటానికి బహుళ జాతి సంస్థలు సైతం యోగ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి.సైన్యం మొదలుకొని క్రీడల వరకు అనుసరించవలసిందంటూ సూచించడం జరుగుతోంది. వ్యోమగాములకు వారి అంతరిక్ష కార్యక్రమ సంబంధ శిక్షణలో యోగను, ధ్యానాన్ని బోధించడం జరుగుతోంది. ఇది పనితీరును, సహనశక్తిని వృద్ధి చేస్తుంది.

**సమా జంలో సానుకూలమైన మార్పు:**

ప్రస్తుత కాలంలో అనేక జైళ్లలో ఖైదీలు యోగ సాధన చేసేందుకు తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీని వల్ల వారు వారి మనస్సులలో సానుకూలమైన ఆలో చనల పైన దృష్టిని కేంద్రీకరించ గలుగు తారన్న మాట. సమా జంలో సానుకూలమైన మార్పులకు యోగ బాటను పరుస్తోంది.

**యోగా పర్యాటక కేంద్రం:**

ప్రపంచంలో అన్ని మూలల నుండి పర్యటకులు భారతదేశానికి వస్తున్నారు. యోగా అనేది మన దేశానికి వారసత్వంగా వస్తోంది. భార తీయ జీవన విధానంలో ఒక భాగం. దీనికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చింది ప్రధాని మోదీయే. ఒకప్పుడు ప్రపంచంలో ఎక్కడెక్కడి నుంచో వచ్చి మన దేశంలో చదువు కునేవారు. రానురాను విదేశీ దాడులతో అంతా కనుమరుగైంది. మళ్లీ ఇప్పుడు యోగా విలువ ప్రపంచానికి తెలిసేలా ప్రధాని మోదీ చేశారు భారతదేశాన్ని "యోగా పర్యాటక కేంద్రంగా" ప్రోత్స హించడానికి దారితీసింది యోగా ఉపాధికి చేయూతగా ఆర్థిక రంగానికి ఆలంబనగా కీలక పాత్ర పోషిస్తోంది.

శ్రీ నరేంద్ర మోదీ పిలుపు:

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పిలుపుమేరకు యావత్ భారతదేశం "యోగా" పై దృష్టి సారించింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రులు ప్రతిష్టాత్మకంగా "యోగాంధ్ర 20 25 కార్యక్రమం" ను చేపడుతున్నారు.

**అంతర్జాతీయ యోగా దినోత్సం: విశాఖపట్నం:**

"ఈ ఏడాది జూన్ 21న మనం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సం ఘనంగా జరుపుకోనున్నాం. ఈ చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించాం. గత దశాబ్ద కాలంగా దేశ ప్రజలు ఈ గొప్ప కార్యక్రమానికి అందిస్తున్న ఆదరణ ఒక ప్రత్యేకం. గత పదేళ్లుగా యోగా కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపడం మనందరికీ గర్వకారణం. ఈ ఏడాది జూన్ 21న విశాఖపట్నం కేంద్రంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని "యోగా.. ఒక భూమి, ఒక ఆరోగ్యం" అనే థీమ్తో ముందుకు వెళ్తున్నాం. యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యత స్ఫూర్తిని కూడా ప్రతిబింబిస్తుంది.

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం:**

ఇందులో భాగంగా బుధవారం ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా యంత్రాంగం సమిష్టి కృషితో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా వేలాదిమంది విద్యార్థినీ విద్యార్థులతో, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితో యోగాంధ్ర 2025 కార్యక్రమంను నిర్వహించారు.

**సవీత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్:**

చెన్నై లోని సవీత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, 5000 మందికి పైగా విద్యార్థులు ఉమ్మడి యోగా ప్రోటోకాల్ను ప్రదర్శించడానికి సంపూర్ణ సామరస్యంతో సమావేశమయ్యారు, ఆ తర్వాత 11 నిమిషాల్లో 11 ముద్రల శక్తివంతమైన ప్రదర్శన జరిగింది. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు ఇది ఒక ఉద్యమం.

**తుది పలు**

ఈ యోగా దినోత్సవాన్ని మనం ఓ అవకాశంగా తీసుకొని, ఒక ఆరోగ్యవంతమైన జీవితం మరియు ఒక ఆరోగ్యవంతమైన భూమి కోసం కలసి కృషి చేద్దాం. యోగా అనేది ఒక వ్యాయామ పద్ధతి కాదు, అది మనిషిని తను చేరుకోగల అత్యున్నత స్థితికి చేరవేసే ఒక సంపూర్ణ సాంకేతిక పరి జ్ఞానం. "ఒక భూమి, ఒక ఆరోగ్యం" అనే థీమ్ ద్వారా మనం తెలిసికోవలసిన విషయం మన ఆరోగ్యం, మన భూమి ఆరోగ్యం కలిసి పోయినవి. యోగా ద్వారా వ్యక్తిగత ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాక, ప్రకృతిని ప్రేమించడం, పరిరక్షించడం కూడా మన బాధ్యత.

**ప్రొఫెసర్. డాక్టర్. శ్రీగౌరి కోసూరి**
**సవీత స్కూల్ ఆఫ్ లా,**
సవీత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్, చెన్నై

# రూ.7.42 కోట్ల మోసం కేసులో ఐపీఎస్ అధికారిణి భర్త అరెస్ట్

**ఐపీఎస్ అధికారిణి భర్త పురుషోత్తం చవాన్ మరో ఆర్థిక మోసం కేసులో అరెస్ట్**

**సూరత్ వ్యాపారికి రూ.7.42 కోట్లు టోకరా వేసినట్టు ఆరోపణ**

**ప్రభుత్వ కోటా ప్లాట్లు, కాంట్రాక్టుల పేరిట డబ్బు వసూలు**

**ముంబై ఆర్థిక నేరాల విభాగం పోలీసుల అదుపులోకి చవాన్**

**గతంలోనూ రూ.24.78 కోట్ల మోసం కేసులో అరెస్ట్ అయిన చవాన్**

మహారాష్ట్రకు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారిణి భర్త మరో భారీ ఆర్థిక మోసం కేసులో అరెస్ట్ అయ్యారు. ఇదివరకే ఒక చీటింగ్ కేసులో అరెస్టయిన ఆయన, తాజాగా రూ.7.42 కోట్ల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో ముంబై ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యూ) పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మహారాష్ట్ర కేడర్కు చెందిన ఐపీఎస్ అధికారిణి రష్మీ కరాండికర్ భర్త పురుషోత్తం చవాన్పై పలు ఆర్థిక నేరాలకు సంబంధించిన ఆరోపణలు ఉన్నాయి. గుజరాత్లోని సూరత్కు చెందిన ఒక వ్యాపారితో పాటు మరికొందరిని ఆయన రూ.7.42 కోట్ల మేర మోసగించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రభుత్వ కోటా కింద తక్కువ ధరలకే ప్లాట్లు ఇప్పిస్తానని నమ్మబలికి వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా, మహారాష్ట్ర పోలీస్ అకాడమీకి టీ షర్టులు సరఫరా చేసే కాంట్రాక్టును సదరు వ్యాపారవేత్తకు ఇప్పించేందుకు తాను సహాయం చేస్తానని కూడా చవాన్ హామీ ఇచ్చారని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంపై అందిన ఫిర్యాదు మేరకు అధికారులు లోతుగా దర్యాప్తు చేపట్టారు.కాగా, పురుషోత్తం చవాన్ గతంలోనూ ఇలాంటి ఆర్థిక మోసాలకే పాల్పడ్డారు. ముంబై, థానే, పుణే నగరాల్లో ప్రభుత్వ కోటా కింద రాయితీ ధరలకు ప్లాట్లు ఇప్పిస్తానని చెప్పి ఎంతో మందిని నమ్మించారు. ఈ విధంగా దాదాపు రూ.24.78 కోట్ల మేర మోసం చేశారన్న ఆరోపణలపై గత నెలలోనే పోలీసులు అతనిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న చవాన్ను, తాజా రూ.7.42 కోట్ల మోసం కేసుకు సంబంధించి విచారణ నిమిత్తం పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు.

## ఏపీలో రప్పా రప్పారాజకీయం.. సిల్వర్ స్క్రీన్ పై నుంచి పొలిటికల్ డైలాగుల్లా మారి?

ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం రాజకీయాలు ప్రతి రోజూ హీటెక్కుతున్నాయి. ఎన్నికలయి ఏడాది పూర్తి కాక ముందే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం మొదలయింది. 2019లో టీడీపీ పార్టీ ఓడిపోయినప్పుడు కూడా ఇంతే.ఏడాదిలోనే అప్పుడు కూడా రాజకీయాలు వేడెక్కాయి. ఎన్నికల వరకూ కొనసాగాయి. ఇప్పుడు కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి పల్నాడు జిల్లా పర్యటనతో మరింత హీటెక్కాయి. రప్పా రప్పా రాజకీయాలు నడుస్తున్నాయి. పుష్ప సినిమాలో డైలాగులు నేరుగా పొలిటికల్ స్క్రీన్ పై ప్రత్యక్ష్యమవుతున్నాయి. మాటల యుద్ధం మొదలయింది. ఇద్దరు ఎవరికి వారు తగ్గేదిలేదు అన్నట్లుగానే చంద్రబాబు, జగన్ వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా యువతను ఆకట్టుకునేందుకు ఇలాంటి నినాదాలతో నేతలు ముందుకు వెళుతున్నారా? అన్నఅనుమానం అందిరిలోనూ కలుగుతుంది.

**సోషల్ మీడియావార్...**

జగన్ పల్నాడు జిల్లాలో పర్యటనలో ఇద్దరు మరణించారని, వారి మృతి జగన్ కారణమని టీడీపీ నేతలు అంటున్నారు. అయితే 2024 ఎన్నికలకు ముందు కందుకూరులో,గుంటూరులో తొక్కిసలాట జరిగి పదుల సంఖ్యలో అమాయకులు మరణించిన విషయాన్ని వైసీపీ నేతలు తమ సోషల్ మీడియా పోస్టుల ద్వారా గుర్తు చేస్తున్నారు. నాడు ఇరుకు సందుల్లో పెట్టి జనం వచ్చారని నమ్మించే ప్రయత్నం చేయబట్టే కందుకూరులో అంత మంది మరణించడానికి కారణమని నాడు అధికారంలో ఉన్న వైసీపీ చెప్పి రాష్ట్రమంతటా సభలు, సమావేశాలపై ఆంక్షలు విధిస్తే, నేడు జగన్ పర్యటనపై ఆంక్షలు విధిస్తూ మూడు వాహనాలకు, వందమందికిమించి వెళ్లడానికి వీలు లేదని చెబుతోంది.

**అధికారంలో ఎవరున్నా...**

నాడు జగన్ అయినా నేడు చంద్రబాబు అయినా ఒకటే లక్ష్యం. సభలకు, సమావేశాలకు, పర్యటనలకు ఎక్కువ మంది జనం వచ్చినట్లు కనపడితే అది సామాన్య ప్రజలపై ప్రభావం పడుతుందేమోనన్న ఆందోళన కట్టడి చేయడానికి కారణమంటున్నారు. ప్రధానంగా ప్రధాన మీడియా మరుగున పడిపోయి సోషల్ మీడియా విస్తృతంగా పెరిగిన నేటి కాలంలో పర్యటనలకు హైప్ రావడం ఇష్టం లేకనే ఇలాంటి అనవసర ఆంక్షలు పెడుతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. నాడు జగన్ ఏపీలో రాజకీయ సభలు, సమావేశాలకు ఏకంగా ఒక జీవోను విడుదల చేశారు. దానిపై అప్పట్లో చంద్రబాబు న్యాయపోరాటం చేశారు.



## మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 20 :**
పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, దేవస్థానం సిబ్బంది రమణ, వేద పండితులు ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, నాగదేవర వెంకటశాస్త్రి, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ | డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ | తూ॥ గోదావరి | ప॥ గోదావరి | ఏలూరు

# కాలనీలు ఇచ్చారు నీళ్లు ఇవ్వటం మరిచారు...


### నిర్వాసితులకు నీళ్ల కోసం ఇక్కట్లు...
### మధ్యంతరంగా నిలిపివేసిన మరుగుదొడ్లు...
### అధికారుల పర్యవేక్షణ లోపం..
### నిర్వాసితులకు తీరని శాపం..





**దేవీపట్నం,పెన్ పవర్,జూన్20:**
పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా దేవీపట్నం మండలంలోని ఎక్కువ శాతం గ్రామాలు పోలవరం ప్రాజెక్టు ముంపుకి గురవుతున్న విషయం అందరికీ తెలిసిన విషయమే.దేవీపట్నం మండలంలో ముంపుకు గురైన గ్రామాలను పలుచోట్ల ఆర్ అండ్ ఆర్ కాలనీలు నిర్మించి నిర్వాసితులను గ్రామాల నుంచి ఖాళీ చేయించి అధికారులు పంపించడం జరిగింది.అయితే అధికారులు నిర్వాసితులను పూర్తిగా నిర్మాణం జరగని కాలనీలకు తరలించడంతో నిర్వాసితులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. అధికారులు నిర్వాసితులును తమ గ్రామాలను ఖాళీ చేయించి సుమారు 6సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటికీ నిర్వాసిత కాలనీలలో నీటి సౌకర్యం లేక నిర్వాసితులు తీవ్ర నీటి సమస్య ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దేవీపట్నం మండలంలో పోతవరం సమీపంలో నాగులపల్లి,సీతారం, ఆర్.అండ్.ఆర్ కాలనీల మధ్య దేవీపట్నం గ్రామంలో ఉన్న గిరిజన నిర్వాసితులకు కాలనీలు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఆ కాలనీలను కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో నిర్మించకుండా సగం లోనే వదిలేశారు. మరుగుదొడ్లు,మంచినీటి సౌకర్యం లేకపోవడంతో నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంట్రాక్టర్లకు నిర్వాసితులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పెడ మొహం పెడుతున్నారని,తమ సమస్యలు అంతుపట్టి నట్టుగా వ్యవహరిస్తున్నారని వాసుతులు మండిపడుతున్నారు.ఈ సమస్యలకు అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిర్వాసిత కాలనీలు పూర్తిస్థాయిలో నిర్మాణం జరగకపోవడంతో






కొంతమంది గిరిజన నిర్వాసితులు వేరే ప్రాంతంలో ఇల్లు అద్దెకి తీసుకుని ఉంటూ అద్దెలు కట్టలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్వాసిత కాలనీలను పర్యవేక్షించి నిర్వాసిత కాలనీలను పూర్తిస్థాయిలో నిర్మించి మంచినీటి సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అల్లూరి జిల్లా కలెక్టర్,రంపచోడవరం సబ్ కలెక్టర్,ఐటీడీఏ పీవో,నిర్వాసిత కాలనీలు సందర్శించి సమస్యలను పరిష్కరించాలని నిర్వాసితులు కోరుతున్నారు.

### తల్లికి వందనం
## పథకంలో మోసం
### సూపర్ సిక్స్ కాదిది.సూపర్ వంచన

**మండపేట. పెన్ పవర్. జూన్ 20:**
తల్లికి వందనం పేరుతో కూటమి ప్రభుత్వం చూపించిన లెక్కలన్నీ తప్పుడు లెక్కలేనని వైసిపి ఆర్టిఐ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు, 8 వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తల్లికి వందనం పథకం అనేక లోటుపాట్లతోనూ అసత్య లెక్కలతోనూ అమలవుతోందన్నారు. ఈ పథకాన్ని సూపర్ సిక్స్ లో ఒకటిగా పేర్కొనడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. ప్రభుత్వం వాస్తవంగా ఇవ్వవలసిన లబ్ధిదారుల సంఖ్య 87,41,885 కాగా, వాటికి అయ్యే ఖర్చు సుమారుగా 13,112.82 కోట్లు అవుతుందన్నారు. కానీ కేటాయించిన లబ్ధిదారుల సంఖ్య 67,27,164 మంది ఉండగా, వారికి కేవలం 8745 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో బీసీలు 29,82,000, ఎస్సీలు 11,76,000, ఎస్టీలు 4,26,000, మైనారిటీలు 68,500, ఈబీసీలు 8,44,000 మందితో కలిపి మొత్తం 54,94,500 చూపించారన్నారు. ఇక్కడే అసలు మోసం బయట పడిందన్నారు.



ప్రభుత్వం మీడియా ముందు చెప్పిన లెక్కలు ప్రకారం 67,27,164 లబ్ధిదారులుండగా, పథకంలో చూపిన లబ్ధిదారుల సంఖ్య 54,94,500 మాత్రమే. మిగతా 12,32,664 మంది ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ సైకో అని అభివర్ణించారని, అయితే ఇప్పుడు అదే పథకానికి 2000 రూపాయలు స్కూల్ మెయింటెనెన్స్ పేరిట కట్ చేయడం, పథకం నుంచి అర్హుల్ని తొలగించిన వారిని పెద్ద సైకోలుగా ప్రజలు భావించాల్సి వస్తుందన్నారు. ప్రారంభంలో ప్రభుత్వం రేషన్ కార్డు ఆధారంగా అర్హత నిర్ధారిస్తాం అని చెప్పి, ఇప్పుడు తీరా చూస్తే సచివాలయాల్లో అర్హుల జాబితాలు పెట్టి, కొత్త షరతులు పెట్టడం ఏమిటని నిలదీశారు. ఇది ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. తల్లికి వందనం పథకంలో మిగిలిన 33 లక్షల తల్లులకు న్యాయం జరిగే వరకు వైసీపీ తరఫున ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఏడాదికాలంగా మహిళల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యానికి ఇది నిదర్శనం అన్నారు.

## నేడే మెగా యోగా డే
### కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 20 :**
11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం మెగా యోగా డే కాకినాడ పట్టణం నూకాలమ్మ టెంపుల్ నుంచి మూడు లైట్లు జంక్షన్ మీదుగా దేవాదాయ శాఖ కార్యాలయం వరకు 3 వేల మందితో ఉదయం 6.30 గంటల నుండి 8.00 గంటల వరకు పెద్దఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.యోగాంధ్ర 2025 కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 21న 3 వేల మందితో ఉదయం 6.30 గంటల నుండి 8.00 గంటల వరకు కాకినాడ నూకాలమ్మ టెంపుల్ నుండి మూడు లైట్లు జంక్షన్ మీదుగా దేవాదాయ శాఖ కార్యాలయం వరకు మెగా యోగా డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా యోగ డే నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జూన్ 20 శుక్రవారం రాత్రి 8.00 గంటల నుండి 21 వ తేదీ ఉదయం 9.00 గంటల వరకు ఈ రోడ్డులో ట్రాఫిక్ ను నిలుపుదల చేయడం ప్రత్యామ్నాయ రోడ్లలో వాహనాలను మళ్లించడంపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులకు, దుకాణాల యజమానులకు ముందుగానే సమాచారం అందించడం జరిగిందని, సాధారణ ప్రజలకు ఇబ్బందులు పడకుండా




ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని పోలీస్ శాఖను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు.జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమం పాల్గొనడానికి 10లక్షల 88 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా తొమ్మిది లక్షల 70 వేల మంది వరకు సర్టిఫికెట్లు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వీరందరూ కూడా యోగా కార్యక్రమంలో భాగస్వామ్యులు కావడానికి, యోగ కార్యక్రమాలు నిర్వహించడానికి జిల్లాలో 5,580 ప్రాంతాలలో యోగాంధ్రా 2025 కార్యక్రమం శనివారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యోగా ఆంధ్ర కార్యక్రమం 6,225 మంది యోగ టీచర్లతో సక్రమంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు సులభంగా చేయగల యోగా ఆసనాలు, శ్వాస పద్ధతులను నేర్పిస్తారన్నారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

### స్మశాన వాటికను
## శుభ్రపరిచిన గ్రామస్తులు
### ఆర్యావటం గ్రామంలో ప్రజల అభినందనకు పాత్రమైన చర్య

**కాజులూరు, జూన్ 20 పెన్ పవర్:**
కాజులూరు మండల పరిధిలోని ఆర్యావటం గ్రామంలో గ్రామస్తులు చూపిన సామాజిక బాధ్యతా భావం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. దీర్ఘకాలంగా



కాలంగా అపరిశుభ్రంగా ఉన్న సుమారు 6 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్మశాన వాటికను గ్రామస్తులు స్వచ్ఛందంగా శ్రమించి శుభ్రపరిచి, అందులో కొబ్బరి మొక్కలు నాటారు.వారం క్రితం గ్రామానికి చెందిన దెయ్యాల సత్యవతి అంత్యక్రియలు రాత్రి 9 గంటల సమయంలో చీకట్లో జరగాల్సిన దుస్థితి చోటు చేసుకుంది.స్మశాన వాటికలో విద్యుత్ వెలుతురు లేకపోవడంతో, కుటుంబ సభ్యులు వాహనాల హెడ్లైట్ల, సెల్ ఫోన్ వైట్ల సహాయంతో కార్యక్రమం నిర్వహించాల్సి వచ్చింది.ఈ సంఘటన గ్రామస్థులను తీవ్రంగా కలచి వేసింది.ఈ నేపథ్యంలో, భవిష్యత్తులో ఈ తరహా సమస్యలు ఎవరికీ ఎదురవ కూడదన్న సంకల్పంతో గ్రామస్తులు ముందుకు వచ్చారు. పులి సురేష్ కుమార్,రాజు,శ్రీను,చందాల రాంబాబు,శ్రీను తదితరులు ఐదు నుండి ఆరు రోజులపాటు నిరంతరంగా శ్రమించి స్మశాన వాటికను శుభ్రపరిచారు. అంతేకాక, రాకపోకల మార్గాలను పునరుద్ధరించి, స్మశానవాటిక పరిసరాలను హరితంగా మార్చే ప్రయత్నంలో భాగంగా కొబ్బరి మొక్కలు నాటారు.ఈ మంచి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వనం సూర్యవతి , జెడ్పీటీసీ వనుం సుబ్బారావులు మద్దతుగా నిలిచారు. స్మశానవాటికలో విద్యుత్ సౌకర్యాల ఏర్పాటుకు కావాల్సిన ఖర్చును స్వయంగా భరించేందుకు సర్పంచ్ ముందుకొచ్చారు.గ్రామస్తుల ఈ సంకల్పం ఇతర గ్రామాలకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.సామూహిక కృషి, సమగ్ర అభివృద్ధికి మార్గం చూపించగలదని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.







## ఘనంగా పాశాలమ్మ తల్లి జాతర మహోత్సవం

**సీతానగర, పెన్ పవర్, జూన్ 20:**
సీతానగరం మండలం కాటవరం గ్రామ దేవత అయిన పాశాలమ్మ తల్లి జాతర మహోత్సవం ఆలయ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు,శుక్రవారం నాడు జాతర మహోత్సవ కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన చండీ హోమం కార్యక్రమం లో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ కోరిన కోరికలు నెరవేర్చే శ్రీ పాశాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమం నాలుగు రోజులు పాటు కన్నుల పండువగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తారని చుట్టు పక్కల గ్రామస్తులందరూ జాతర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించడం జరుగుతుంది అన్నారు.అమ్మవారి చల్లని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజల అందరిపై ఉండాలని,రైతులకు పంటల దిగుబడి బాగా రావాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారుఈ కార్యక్రమంలో సీతానగరం మండల కో కన్వీనర్ కరుటూరిహరిబాబు,ఎంపీపీ గుర్రాల జోష్ణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## సబ్సిడీ ద్వారా రైతులకు
# వరి విత్తనాలు పంపిణీ...
### దేవారం సర్పంచ్ తుర్రం రమాదేవి..



**దేవీపట్నం,పెన్ పవర్, జూన్ 20:**
మండలంలోని దేవారం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా ఆదివాసి గిరిజన రైతులకు సబ్సిడీ ద్వారా వరి విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని దేవారం గ్రామపంచాయతీ సర్పంచ్ తుర్రం రమాదేవి అన్నారు.ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులందరికీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శరభవరం,దేవారం ఎంపిటిసి సభ్యులు, వైఎస్ఆర్సీపీ యూత్ కన్వీనర్ తుర్రం జగదీష్ దొర,టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు ముంద్రు మధుసూధన్ రావు,ఇందుకూరు పేట సొసైటి మాజీ చైర్మన్ తుర్రం రామకృష్ణ దొర,వార్డ్ నెంబరు కలుం వెంకన్న దొర,తెల్లం కామన్న దొర,తిక్కిశెట్టి సత్య నారాయణ,కొమరం వెంకట రమణ,షేక్ సత్తార్,కారం గోపి,తుర్రం భీముడు,తుర్రం రామ స్వామి దొర,చవలం శివ దొర,కొమరం రామకృష్ణ దొర,మడకం మోహన్ రావు దొర,తుర్రం నర్సయ్యమ్మ,కారం సత్య నారాయణ దొర,ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ
# మిత్ర కిట్లు పంపిణీ..
### ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర..
### స్కూల్ చైర్మన్ కొమరం వరలక్ష్మి..



**దేవీపట్నం,పెన్ పవర్,జూన్20:**
మండలంలోని శరభవరం గిరిజన సంక్షేమ ఆశ్రమం బాలికల పాఠశాలలో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశామని శరభవరం,దేవారం,ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర అన్నారు.ఎంపీటీసీ మాట్లాడుతూ చదువే ఉన్నత స్థానంలో నిలబెడుతుందని, కావున విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి, పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు,మండల, జిల్లా, రాష్ట్రానికి, మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

## సున్నంపాడు ప్రాథమిక పాఠశాలను సందర్శించి...
### డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన...
### మారేడుమిల్లి ఎంఈఓ-2 ముత్యాలరావు..

**దేవీపట్నం/మారేడుమిల్లి,పెన్ పవర్,జూన్20:**



ఐదు సంవత్సరాలు నిండిన బాలబాలికలందరినీ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్పించాలని మారేడుమిల్లి ఎంఈఓ-2 వీరవిల్లి ముత్యాలరావు అన్నారు.శుక్రవారం మారేడుమిల్లి మండలంలోని సున్నంపాడు ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు.అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా శనివారం మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.విద్యార్థులకు ఆసక్తికరంగా విద్యా బోధన చేయాలన్నారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు రావాలని సూచించారు.

## పది గంటల పనిదినాన్ని రద్దు చేయాలని
# ఏఐటీయూసీ కార్మికుల ధర్నా

**తాడేపల్లిగూడెం , పెన్ పవర్, జూన్ 20:**
ప్రపంచవ్యాప్తంగా పనిగంటలు తగ్గిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ లో పదిగంటల పనిదినాన్ని ప్రవేశపెట్టాలని చూడటం దారుణమని, మారిన వాతావరణ, ఆహార అలవాట్ల, ఆరోగ్య పరిస్తితుల్లో రాష్ట్రంలో ఆరుగంటల పనిదినాన్ని ప్రవేశపెట్టాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల కార్మికులు ధర్నా నిర్వహించారు. మునిసిపల్, ఏరియా ఆస్పత్రి , సి.డబ్ల్యు.సి., ఎస్.డబ్ల్యు.సి గోడౌన్ జట్ల కార్మికులు పాల్గొన్నారు. పది గంటల పనిదినాన్ని రద్దు చేయాలని, ఆరుగంటల పనిదినాన్ని ప్రవేశపెట్టాలని, పనిభారం తగ్గించాలని, సిబ్బంది సంఖ్యను పెంచాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీసవేతనం 35 వేలు ఇవ్వాలనీ, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని కార్మికులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డి.సోమసుందర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ , స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యాల సాధనలో కార్మికుల ఆరోగ్యం చాలా ముఖ్యమైనదన్నారు. పనిగంటలు పెంచడం ద్వారా కార్మికులపై పనిభారం పెంచడం వారి ఆరోగ్యాన్ని, పని సామర్థ్యాన్ని దెబ్బ తీస్తుందని సోమసుందర్ అన్నారు. కాయకష్టం చేసే కార్మికులే నిజమైన యోగ సాధకులని, వారు రోజువారీ జీవితంలోనే తమ శ్రమ ద్వారా కర్మ యోగా అనుసరిస్తున్నారని , వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీసే చర్యలకు పూనుకోవడం తగదని అన్నారు. శ్రామికుల ఆరోగ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సోమసుందర్ స్పష్టం చేశారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు, జట్టు కార్మికులు దుమ్ము ధూళిలో పనిచేస్తారని, కాలుష్యం కారణంగా వారి ఆరోగ్యం పాడై పోతుందని, మోకాళ్ళు అరిగిపోతాయని , అలాంటి పరిస్థితుల్లో వారిపై పనిభారం పెంచడం అన్యాయమని




అన్నారు. ఏఐటీయూసీ ఏరియా కమిటీ కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ జపాన్ లాంటి దేశాల్లో నాలుగు గంటల పనిదినం ప్రవేశపెట్టే ఆలోచన చేస్తుంటే ఆంధ్రప్రదేశ్ లో పది గంటల పనిదినం ప్రవేశపెట్టే ఆలోచన చేయడం దుర్మార్గమని అన్నారు. సంపద సృష్టిలో పాలుపంచుకునే కార్మికుల ఆరోగ్యాన్ని కార్పొరేట్ లాభాల కోసం బలిచేయడం అన్యాయమని అన్నారు. ఏరియా కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ నూట ముప్పై ఏళ్ల క్రితం ఎనిమిది గంటల పనిదినం కోసం కార్మికవర్గం ప్రపంచ వ్యాప్తంగా పోరాడి సాధించుకున్న హక్కును ఇప్పుడు మార్చాలని చూడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏరియా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మి నారాయణ, అల్లం కుమారస్వామి , కొడమంచిలి చంద్రరావు, మార్లపూడి కాటమరాజు, ఉప్పాటి నాగరాజు, తాడికొండ కనక మహాలక్ష్మి, ఎం.జయసుధ, మండేల్లి రామకృష్ణ, రౌతు రాజేష్ , బొబ్బిలి రామాంజనేయులు, శివశంకర్, ధనాల లక్ష్మి, చాపల సావిత్రి, పెద్దిరాజు, కళింగపట్నం శ్రీనివాస్ మాదాసు సత్యనారాయణ, కే.జయరాజు , తాడేపల్లి వెంకటేష్, కుంచె ఏడుకొండలు, గాది శ్రీనివాస్ , కుమారి , రమణమ్మ , నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెవెన్యూ దినోత్సవం



**సీతానగరం, పెన్ పవర్, జూన్ 20:**
రెవెన్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారంనాడు సీతానగరం మండలంలోని తాసీల్దార్ కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల ఎమ్మార్వో ఏ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రెవిన్యూ శాఖ అత్యంత కీలకమైనదని ప్రతి రెవిన్యూ ఉద్యోగి రోజురోజుకు విజ్ఞానాన్ని పెంపొందించుకొని విధులు నిర్వహిస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని తాసీల్దార్ అంకం శ్రీనివాస్అన్నారు.సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా తొలుత రెవెన్యూశాఖ స్పందించి సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు, భూమి రికార్డుల నిర్వహణ, పన్నుల వసూలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రెవెన్యూ సిబ్బంది పాత్ర కీలకమని రెవెన్యూ సిబ్బందికి ఆత్మీయ కలయికకు వేదికగా నిలిచింది, వారి సేవలను గుర్తించి అభినందించారు. ఈ వేడుకల్లో డిప్యూటీ తాసీల్దార్ సునీత మండలంలో గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు,

## అంగన్వాడి సెంటర్లను సందర్శించిన సిడిపిఓ సంధ్యారాణి

**గోకవరం, పెన్ పవర్, జూన్ 20 :**
మండలంలోని పలు అంగన్వాడి సెంటర్లను శుక్రవారం కోరుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సంధ్యారాణి సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా గోకవరం లోని అంగన్వాడి సెంటర్- 3 , తంటికొండ గ్రామంలో అంగన్వాడి సెంటర్లను సందర్శించిన అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ పిల్లలతో మమేకమవుతూ ప్రతి అంగన్వాడి కార్యకర్త, ఆయాలు పనిచేయాలని




అన్నారు. అనంతరం ఆమె సెంటర్లలో పిల్లలతో మమేకమై ఆటపాటలతో కథలు చెబుతూ కొద్దిసేపు గడిపారు. సిబ్బంది పిల్లలు పట్ల శ్రద్ధ కలిగి పరిశుభ్రంగా ఉండాలని, అంగన్వాడి సెంటర్ మన ఇంటి వలె పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇందిరా రాణి,రంజిని, అంగన్వాడి కార్యకర్తలు దుర్గ భవాని, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# నిజాయితీగా ఉద్యోగం చేయండి
### రెవెన్యూ డే లో ఎమ్మెల్యే బొలిశెట్టి సూచన



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 20:**
రెవెన్యూ అధికారులు నిజాయితీగా ఉద్యోగం చేయాలని, చట్టబద్ధతతో పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెవిన్యూ అధికారులకు సూచించారు. రెవిన్యూ డే సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఆర్డీవో, ఎమ్మార్వో వీఆర్వోల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా రెవిన్యూ డేను జరుపుకోవడం సంతోషకరమన్నారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సమస్యలు పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సరిచేసి పంపాలని తెలిపారు. మంచి చేస్తే అభినందించాల్సిన ఉంటుందని చెడ్డ చేస్తే మందలించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు ప్రతి ఉద్యోగి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఇబ్బంది పడ్డారని తెలిపారు. నిజాయితీగా పనిచేసి ఎవరి ఆస్తులు వాళ్లకు అప్పగించాలని కోరారు. ఆర్డీవో కౌసర్ భానో, ఎమ్మార్వో సునీల్ కుమార్ మాట్లాడుతూ 150 సంవత్సరాల చరిత్ర కలిగిన రెవెన్యూ వ్యవస్థ మొట్టమొదటిసారిగా రెవెన్యూ డే జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసి రావడానికి రెవెన్యూ శాఖ తరపున కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పడాల వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాతారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలతో అనేక లాభలు



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 20:**
భూసార పరీక్షలను రైతులు తప్పకుండ చేయించుకోవాలని ఇఫ్కో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మేనేజర్ గుంటక శ్యామ్ ప్రసాద్ బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని కాట్రావులపల్లి గ్రామ పొలాల్లో భూసార పరీక్షల మీద అవగాహనా కార్యక్రమం నిర్వహించి, మట్టి నమూనాలను సేకరించారు. భూసార యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం సమగ్ర సస్యరక్షణ పై అవగాహన పెంచుకొని తగు పద్ధతులను పాటించాలని, పంట అనంతరం నేలను ఖాళీగా ఉంచకుండా పచ్చి రొట్ట పెంచడం ద్వారా భూసారం పెరిగి నాణ్యమైన దిగుబడులు పొందవచ్చన్నారు. అలాగే కేంద్రం ప్రభుత్వం సహకారంతో ఇఫ్కో ప్రవేశపెట్టిన నానో ఎరువులను కూడా రైతులు అలవాటు చేసుకోవాలని, నానో యూరియా మరియు నానో డి.ఏ.పి లతో పాటు నానో జింక్ మరియు నానో కాపర్ అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. వీటి పిచికారీ కొరకు డ్రోన్ ను కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో సిబ్బంది దుర్గప్రసాద్ మరియు రైతులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 20:**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు జగ్గంపేట రావులమ్మ నగర్ లో భాష్యం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గత రెండు రోజులుగా భాష్యం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో యోగ నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజు యోగ సాధన చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగమవ్వాలన్నారు. ప్రతిరోజు యోగ చేయడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుఅన్నారు. శనివారం కూడా ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రవినాగ్ విద్యార్థులుతో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం
# అందుకున్న వీఆర్ఏ మౌళి



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 20:**
జగ్గంపేట గ్రామ రెవెన్యూ సహాయకులుగా (వీఆర్ఏ) విధులు నిర్వహిస్తున్న పిట్టా వెంకట మౌళికి కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ అవార్డు అందించారు. శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా కాకినాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏ మౌళిని కాకినాడ జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు నిడమర్తి సురేష్, జగ్గంపేట తహసిల్దార్ కార్యాలయ అధికారులు, మండల వీఆర్ఏలు అభినందించారు.

## వైయస్సార్ సీపీ పంచాయతీ రాజ్ విభాగం
# జాయింట్ సెక్రెటరీగా సుంకర వీరబాబు



**గోకవరం, పెన్ పవర్ ,జూన్ 20:**
రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు తోట నరసింహం సిఫారసు మేరకు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం జాయింట్ సెక్రటరీగా సుంకర వీరబాబు నియమితులైనట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఆయన నియమకం పట్ల మండల వైకాపా శ్రేణులు, అభిమానులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# అడ్డతీగల వ్యవసాయ అధికారిగా సి.హెచ్ శివ శ్రీనివాస్...

**అడ్డతీగల, పెన్ పవర్, జూన్ 20**



సాధారణ బదిలీలు పై అడ్డతీగల మండలానికి వ్యవసాయ అధికారిగా చి.హెచ్.శివ శ్రీనివాస్ నియమితులై బాధ్యతలు స్వీకరించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి సిహెచ్.శివ శ్రీనివాస్ మాట్లాడుతూ తను అనపర్తి మండలం లో సహాయ వ్యవసాయ సంచాలకు వారి కార్యాలయం లో పి.ఎ టు ఎ.డి. ఎ గా పనిచేసే అని చెప్పారు, ఇక్కడ పని చేసిన ఎం.యం సువర్ణ కుమారి ఎస్ ఎన్ టి గా కృష్ణ జిల్లా బదిలీ పై వెళ్ళారు అని తెలియ జేశారు. అడ్డతీగల మండలానికి అన్ని రైతు సేవ కేంద్రానికి విత్తనాలు రావడం జరుగుతుంది అని, మొలకశాతం సరిచూసాక రైతులకు సకాలంలో విత్తనాలు పంపిణీ చేస్తామని చెప్పారు .ఇప్పుడు వరకు మండలంలో ఉన్న రైతు సేవ కేంద్రాలుకు 550 క్వింటాల్ విత్తనాలు వచ్చాయి అని తెలియజేశారు.

# జగ్గంపేటలో ఘనంగా రెవెన్యూ డే వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 20:**
జగ్గంపేట తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ తహసిల్దార్ మరియు ఇన్చార్జి తహసిల్దార్ పార్థసారథి ఆధ్వర్యంలో రెవెన్యూ డే వేడుకలు చేశారు. ఈ సందర్భంగా జగ్గంపేట తహసిల్దార్ కార్యాలయంలో పనిచేసిన రిటైర్డ్ వీఆర్వోలను పూలమాలలు, శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వడ్డి శ్రీనివాసరావు, వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో విద్య కానుక కిట్లు పంపణి

**బోడసకుర్రు, పెన్ పవర్, జూన్ 20:**
మండలం లోని బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో గల దేవర్లంకలో ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్య కానుక కిట్లను గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి చేతుల మీదగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, స్కూల్ హెచ్ఎం మూల దివాకర్, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, కడలి బాలసుబ్రమణ్యం, కలిగిత సత్యనారాయణ బాబు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఎకో జోన్"ను వ్యతిరేకిస్తూ గ్రామసభల తీర్మానం

## - అటవీశాఖ సంబంధిత అధికారులు - పంచాయితీ సర్పంచ్,పూనెం సరోజిని

**వి.ఆర్.పురం పెన్.పవర్.జూన్. 20**
పాపికొండల నేషనల్ పార్క్ కు అనుబంధంగా ఎకో సెన్సిటివ్ జోన్ పేరిట మండలంలోని రేఖపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని అన్నవరం ఉమ్మడివరం రేఖపల్లి గ్రామాలలో శుక్రవారం అటవీశాఖ అధికారులు సంబంధిత గ్రామ పంచాయితీ కార్యదర్శి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది.ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ఎకో సెన్సిటివ్ జోన్ పేరిట పాపికొండల నేషనల్ పార్కు కు అనుబంధంగా మీ గ్రామ పరిసరాలలో ఉన్న భూమిని కొంత భాగం సేకరించడం గ్రామసభ లక్ష్యమని గ్రామస్తులు అందరూ అంగీకారం మేరకే ఈ సభ తీర్మానం చేస్తుందని,తెలిపారు. అనంతరం అటవీశాఖ ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ ఎకోజోన్ పేరిట గ్రామసభల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నామని, అన్నారు. సంబంధిత అధికారులు చదివి వినిపించిన విషయాలన్ని విన్న గ్రామాల గిరిజన ప్రజలు ఓ ప్రక్క పోలవరం ప్రాజెక్టు కారణంగా కొంత భూమి మునిగి పోతుంటే మరో ప్రక్క ఎకో సెన్సిటివ్ జోన్ పేరిట ఫారెస్ట్ అధికారులు భూమిని సేకరించడానికి ప్రయత్నించడం



పద్ధతి కాదని,ఏజెన్సీ ప్రాంతం అయిన మా గ్రామాలలో అటవీ హక్కుల చట్టం అమలులో ఉందని ఈ భూమిపై ఈ అటవీపై గిరిజనులుగా మాకు ఎంతో హక్కు ఉందని అన్నారు.ఇప్పటికే పాపికొండల నేషనల్ పార్క్ పేరిట ఎన్నో రకాల షరతులు విధిస్తూ అడవులలో అటవీ సంపదను సేకరించడం కూడా నేర మేనంటూ జులూమ్ చేస్తున్న ఫారెస్ట్ అధికారులు ఎకోజోన్ పేరిట మాభూములు సేకరించడానికి ప్రయత్నించడాన్ని వ్యతిరేకిస్తున్నామని ఈ గ్రామ సభలో ఎకో జోన్కు వ్యతిరేకంగా గ్రామసభ తీర్మానం చేయాలని ఆయా గ్రామాల ప్రజలందరూ ఏకగ్రీవంగా నిర్ణయించి తీర్మానం చేశారు.ఈ గ్రామ సభల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్,పూనెం సరోజిని,ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, ఉప సర్పంచ్ పాయం లక్ష్మణరావు, పిసా కమిటీ ఉపాధ్యక్ష ,కార్యదర్శులు సారా పాండురాజు, వేటగాని సూరి పాయం సుబ్బారావు,సోయం జోగారావు,బురక మారయ్య,సోడి దినేషా,వన సంరక్షణ సమితి నాయకురాలు సోడి వెంకమ్మ వార్డు మెంబర్లు,ఫారెస్ట్ అధికారులు శ్రీరామ్, వివిధ గిరిజన సంఘాల నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెవెన్యూ దినోత్సవం

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 20 :**
ప్రజాస్వామ్యంలో రెవిన్యూ శాఖ అత్యంత కీలకమైనదని ప్రతీ రెవిన్యూ ఉద్యోగి రోజురోజుకు విజ్ఞానాన్ని పెంపొందించుకొని విధులు నిర్వహిస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి అన్నారు. పట్టణ పరిధిలోని స్థానిక ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దాపురం తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆర్డీవో శ్రీరమణి మాట్లాడుతూ సమాజంలో అన్నిరంగాలలో కీలకమైనది ఒక్క రెవెన్యూ శాఖ అని, బ్రిటీష్ పాలనకు ముందే మనదేశంలో రెవెన్యూ వ్యవస్థ ఉండేదని అన్నారు. ఆనాటి నుంచి నేటివరకు ప్రజాపరిపాలనలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకంగా పనిచేస్తోందని వివరించారు. రెవెన్యూశాఖ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే రెవెన్యూ దినోత్సవాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు వివరించారు. సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా తొలుత రెవెన్యూశాఖ స్పందించి సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు.




ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా రెవెన్యూశాఖ పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు. అనంతరం విశ్రాంత రెవెన్యూ అధికారులను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు ఎం.వి.వి. భానుకుమార్, తమ్మినేని కాంతారావు, రెవిన్యూ ఇనస్పెక్టర్ సింగనమల్లి రాజా రవి చంద్రశేఖర్, మండల సర్వేయర్ పి.ఎం.దేవుడు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లయస్ కార్పొరేషన్ డైరెక్టర్ తుమ్మల పద్మజ, కూటమి నాయకులు మేడిది శ్రీనివాస్, మాదిరెడ్డి రామకృష్ణ, నూనె రామారావు, ఎలిశెట్టి నాని, మొయిళ్ళ కృష్ణమూర్తి, విఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యోగా దినోత్సవం విజయవంతం చేయాలి: ఎంపిడిఓ



**పెనుమంట్ర, పెన్ పవర్, జూన్ 20:**
మండలంలోని 15 సచివాలయాల పరిధిలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగాంధ్ర కాంపెయిన్ లో రిజిస్టర్ అయిన వారికి యోగా లో ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ ఆదేశించారు.ఎంపిడిఓ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ప్రత్యేక అధికారి పిచ్చయ్య, తహశీల్దార్ జి కనకరాజు ఇతర మండల అధికారులు కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.అనంతరం 15 సచివాయాలకు 15 మంది మండల స్థాయి అధికారులను యోగా కార్యక్రమం పర్యవేక్షణకు నియమించి వారు 21వ తేదీ ఉదయం 06 గం. కు సచివాలయంలో హాజరై ఆ గ్రామంలో నిర్వహించే యోగా శిక్షణ కార్యక్రమం సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమం అనంతరం యాప్ లో డేటా అప్లోడ్ చేయించాలని తెలిపారు అనంతరం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లకు అవగాహన సమావేశం నిర్వహించి రేపటి కార్యక్రమానికి ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారి, సెక్రటరీ లకు కార్యక్రమం నిర్వహణలో సహకరించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ బోధన



**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 20:**
ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ బోధన అందించడం జరుగుతుందని టీడీపీ నాయకుడు చిక్కాల సాయిరాం అన్నారు. మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, కిట్లు పంపిణీ కార్యక్రమానికి చిక్కాల సాయిరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ సౌకర్యాలు వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పాఠశాల పరిసరాలు, మధ్యాహ్న భోజనం నాణ్యతలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల్లో ఉన్నత ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి.వి.వి. సత్యనారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

## సర్పంచ్ వడ్లపాటి రాజేంద్రప్రసాద్



**పెనుమంట్ర, పెన్ పవర్, జూన్ 20:**
ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు మంచి చదువులు చదవాలని సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాఠశాలలకు సరఫరా చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర సామగ్రిని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతల గరువులో శుక్రవారం ఆయన విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత స్థాయికి ఎదిగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్, యం.పి.టీ.సి విప్పర్తి శారద, ఉప సర్పంచ్ కే.యల్ దాసు, మాజీ యం.పి.టీ.సి శీలం వాసు, రిటైర్డ్ టీచర్ జి. చిన రామారావు, పి.యస్.హెచ్.యం కే.వి.వి.సత్యనారాయణ, టీచర్ వి.నాగేశ్వర రావు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తాత్కాలిక పరిష్కారం కాదు

## మరుగుదొడ్డి వ్యర్థాలపై శాశ్వత పరిష్కారం చూపాలి

**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్-20:**
తాత్కాలిక పరిష్కారం కాదు, మరుగుదొడ్డి వ్యర్థాలపై శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని మార్టేరు గ్రామపంచాయతీ పరిధిలోని సులభ కాంప్లెక్స్ నిర్వాహకుల నిర్వాహకం వల్ల మరుగుదొడ్డి నీళ్లు నెగ్గిపూడి డ్రైనేజ్ కి కలిపి వేయడంతో తీవ్ర దుర్గంధం వస్తుందన్న నేపథ్యంలో 1వ వార్డు సభ్యులు గుత్తుల సాల్మన్ దొర, స్థానికుల ఫిర్యాదుతో వెంటనే స్పందించిన మార్టేరు పంచాయతీ సర్పంచ్, నెగ్గిపూడి పంచాయతీ కార్యదర్శి సంయుక్తంగా మార్టేరు, నెగ్గిపూడి గ్రామాల పారిశుద్ధ్య సిబ్బందితో వెంటనే డ్రైనేజీ క్లీన్ చేయించి, పెద్ద ఎత్తున పేరుకు పోయిన చెత్తా చెదారం తొలగించారు సంబంధిత శాఖ అధికారులు పూర్తిస్థాయిలో మరుగుదొడ్డి నుండి వచ్చే మురుగునీరు నెగ్గిపూడి గ్రామంలోని ఒకటి, రెండు వార్డులలో గల ప్రధాన వీధుల డ్రైనేజీలలో కలవకుండా చూడాలని, చెత్తాచెదారం ఎప్పటికప్పుడు మార్టేరు పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది వారు తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పాఠశాలకు కంప్యూటర్లు బహుకరణ

**పెనుమంట్ర,పెన్ పవర్,జూన్-20:**
ఆచంట వేమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సైబరాబాద్ రోటరీ క్లబ్, మరియు సత్యాపిసిని, వంశీ మన్నే, వి ఎస్ఎన్ మూర్తి కొచ్చేర్ల ఐటీ ఎంప్లాయ్స్ ద్వార పాఠశాలకు శుక్రవారం రెండు కంప్యూటర్లు బహుకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల




ప్రధానోపాధ్యాయులు అనుసూరి సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలకు నిత్య అవసరమైన కంప్యూటర్లు బహుకరించినందుకు అవి తీసుకురావడంలో ఎక్కువ కృషి చేసిన వి ఎస్ ఎన్ మూర్తి కొచ్చేర్ల వారికి పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యా యేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ తహసీల్దార్‌గా టి.రాజేశ్వరరావు




**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 20**
ఆత్రేయపురం మండలం రెవెన్యూ కార్యాలయంలో తాహసిల్దారి గా విధులు నిర్వహిస్తున్న టి.రాజేశ్వరరావుకు ఉత్తమ తహసీల్దారుగా పురస్కారం అవార్డులు అందుకున్నారు. శుక్రవారం అమలాపురం కలెక్టరేట్ వద్ద జిల్లాస్థాయి కార్యక్రమంలో రెవిన్యూ దినోత్సవం పురస్కరించుకుని రిటైర్డ్ అయిన అధికారులకు ఘన సన్మానం నిర్వహించారు. అనంతరం ఉత్తము సేవలను ప్రజలకు అందిస్తున్న ఆత్రేయ పురం తాహసిల్దార్ టీ. రాజేశ్వరరావుకు ఉత్తమ సేవ పుష్కారం పత్రాన్ని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ జెసి అందించారు.

# కార్మిక నేత పల్లా సింహాచలం సేవలు మరువలేనివి

### డాక్టర్ చప్పిడి



**కాకినాడ.పెన్ పవర్ జూన్ 20 :**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే కార్మిక నేత విశాఖ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు పల్లా సింహాచలం ఈనెల 7వ తేదీని పరమపదించగా విశాఖపట్నం లో వారి స్వగృహం నందు పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక నేతగా తెలుగుదేశం పార్టీ నాయకునిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని ఆ భగవంతుడ్ని వేడుకుంటున్నట్లు తెలిపారు.

### ప్రత్తిపాడులో అంతర్జాతీయ

# యోగా దినోత్సవ వేడుకలు

### - యోగాసనాలు చేసిన సర్కిల్ పరిధిలో పోలీసులు

**ప్రత్తిపాడు, పెన్ పవర్ జూన్ 20 :**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'యోగాంధ్ర' పేరిట నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది. మే 21 నుంచి జూన్ 21 వరకూ జరుగనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్తిపాడు సరయు ఫంక్షన్ హాల్లో ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ పరిధిలో ఉన్న ఎస్సైలు,స్టేషన్ సిబ్బంది యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించి యోగాసనాలు చేసారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మికాంతం,ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు,అన్నవరం ఎస్సై శ్రీహరి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన,ఆనందకరమైన సమాజం కోసం యోగా చేయాలని పిలుపిచ్చారు.మన శరీరం, మనసును ఆధీనంలో ఉంచుకునేందుకు యోగా ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్రను చేపట్టిందన్నారు.45 నిమిషాల ఆసనాలతో అనారోగ్యాలు దరి చేరకుండా చూడవచ్చునని,ఎటువంటి ఒత్తిడిని అయినా తట్టుకుని నిలబడేలా యోగా సహకరిస్తుందని వారన్నారు. ఈ యోగా కార్యక్రమంలో ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలో ఉన్న నాలుగు మండలాల స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.






# నేర చరిత్రకు కేరాఫ్ అడ్రస్ వైఎస్ జగన్

## టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్

**మండపేట. పెన్ పవర్. జూన్20:**
మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేరాలను ప్రోత్సహించడం రాష్ట్ర భవిష్యత్తుకు చీకటి రోజులని టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ అన్నారు. కుప్పంలో వైసిపి నాయకుడు భరత్ గుండాలను ప్రోత్సహిస్తూ మహిళపై దాడి చేయించడం చాలా దుర్మార్గమన్నారు. చంపండి.. నరకండి.. చట్టాన్ని ఉల్లంఘించండి.. అనే మాటలు మాజీ సీఎం జగన్ నోటి ద్వారా రావడం నేర చరిత్రకు కేరాఫ్ గా జగన్మోహన్ రెడ్డి అని ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో అరాచకాలు హత్యలు జరిగాయి అంటూ జగన్ పై ధ్వజమెత్తారు. జగన్ దుష్ట పాలన నుంచి విముక్తి పొందడానికి రాష్ట్ర ప్రజలు కూటమికి పట్టం కట్టి 11 సీట్లతో జగన్ ను ఇంటికి సాగనంపారని ఎద్దేవా చేశారు. అయినా ఎందుకు ఓడిపోయామని ఆలోచన చేసుకోవడం లేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థను ఉపయోగించి ఎంతోమందిపై అక్రమంగా కేసులు నేరాలు చేశారని రౌడీలను సమీకరించుకొని ప్రతి నియోజకవర్గంలో కూడా భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. కార్యకర్తలను రెచ్చగొట్టేలా మాజీ సీఎం జగన్



మాట్లాడడం సబబు కాదన్నారు. రప్ప రప్ప.. నరుకుతామన్న ఫ్లెక్సీని ఖండించాల్సింది పోయి సంతోషమని చెప్పారంటే హింసను ప్రేరేపించడం కాదా అని సూటిగా ప్రశ్నించారు. భయపెట్టి పబ్బం గడుపుకోవాలని, భయపెట్టి రాజకీయం చేయాలని జగన్ చూస్తున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా హౌస్ అరెస్టులు చేశారు. అధికారం లేనప్పుడు ప్రజలు భయపడితే మనము ఏమైనా సాధించవచ్చు అని రౌడీలను తయారు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. జగన్ మాటలు పూర్తిగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆయన అన్నారు. శవ రాజకీయాలు చేస్తూ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటన కారణంగా రెండు నిండు ప్రాణాలు పోతే వారిని పట్టించుకోక పోవడానికి బట్టి చూస్తే రాష్ట్ర ప్రజలపై ఆయనకు ఎంత ప్రేమ ఉన్నదో విధితమవుతుం దన్నారు. చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని టీడీపీ తరపున సంతాపం తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. కుప్పంలో ఒక వైసీపీ గుండా కత్తితో మహిళపై దాడి చేయడం చాలా దుర్మార్గమైన విషయమని వీటికి స్థానిక వైసీపీ నాయకుడు భరత్ ప్రోత్సహిస్తున్నారని ఇలాంటి అరాచకాలు కుప్పంలో సీఎం చంద్రబాబు నాయుడు సాగనివ్వరని అన్నారు. చంద్రబాబు చట్టాన్ని గౌరవిస్తారని, చట్టం తన పని తాను చేసుకోబోతుందన్నారు. మైనారిటీ సెల్ నాయకుడు మహమ్మద్ సలీం పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం "స్వచ్ఛ ఆంధ్ర-స్వేచ్ఛ దివాస్"

## కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 20 :**
జిల్లాలో ప్రతినెల మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర–స్వేచ్ఛ దివాస్" కార్యక్రమం ప్రణాళిక ప్రకారం చేపట్టాలని కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు ఆదేశించారు." నీరు మీరు" అనే ప్రత్యేక అంశంతో ఈ జూన్ నెల స్వచ్ఛ కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు తెలిపారు.స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నెలకు ఒక అంశాన్ని ఎంచుకుని ఈ స్వచ్ఛ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. "నీరు మీరు" అనే ప్రత్యేక అంశంతో ఈ జూన్ నెల స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి కుంటలు శుభ్రం చేయడం, చెరువులను శుభ్రపరచడం , చెత్త కుప్పలు తొలగింపు, మురికి కాలువలు ప్రక్షాళన, ప్రజా మరుగుదొడ్లు శుభ్రం చేయడం, ప్రధాన




భాగస్వామ్యులు చేసి స్వచ్ఛత ప్రాధాన్యతపై విస్తృత ప్రచారం కల్పించాలి కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం జిల్లాలో ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర–స్వేచ్ఛ దివాస్ కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వేచ్ఛ దివాస్ కార్యక్రమం అమలుపై శుక్రవారం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్ని మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. స్వచ్ఛ కాకినాడ జిల్లా రూపొందించడంలో తీసుకోవాల్సిన చర్యలను జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, భవిష్యత్ తరాల వారికి రహదారుల, కూడలి ప్రదేశాల్లోని శుభ్రం చేయడం ఇతర పారిశుద్ధ్య కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, ర్యాలీలు, ప్రతిజ్ఞలు చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర – స్వేచ్ఛ దివాస్ కార్యక్రమం ద్వారా స్వచ్ఛత ప్రాధాన్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలను భాగస్వామ్యులను చేయాలని ఆయన తెలిపారు. ఈ స్వచ్ఛత కార్యక్రమం ద్వారా నూరు శాతం శుభ్రం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే ఈ స్వేచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయ ఆవరణం, ఇతర ప్రదేశాలను శుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, డీఈఓ రమేష్ , వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### టీ నర్సాపురం మండల రోడ్లకు

# మోక్షం కల్పించాలి

**టీ నర్సాపురం, పెన్ పవర్,జూన్ 20 :**
చింతలపూడి టీ నర్సాపురం ప్రధాన రహదారితో పాటు టీ నర్సాపురం మండల రోడ్లకు మోక్షం కల్పించాలని కోరుతూ టీ నర్సాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త సింగరేణి మాజీ ఉద్యోగి సేవా రత్న జాతీయ అవార్డు గ్రహీత యస్ డి నా సర్ పాషా శుక్రవారం నాడు ఏలూరు జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి ధాత్రి రెడ్డి (ఐఏఎస్)కు ఆమె కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలపూడి నుండి టీ నర్సాపురం వరకు కలిపే ప్రధాన రహదారి ప్రస్తుతం వాహనాల రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉందనీ గుంతలు, ధ్వంసమైన పొరల కారణంగా వాహనదారులు తీవ్రమైన అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారన్నారు. రోజూ ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలకు ఇది ఒక అసాధ్యమైన కష్టంగా మారిందన్నారు. కావున తక్షణమే రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, వీలైనంత త్వరగా రోడ్డు వెడల్పునూ పెంచాలని మనవి చేస్తున్నామన్నారు. అదేవిధంగా టీ నర్సాపురం మండల కేంద్రం నుండి బంధం చర్లకు వెళ్లే ప్రధాన రహదారి నాలుగు కిలోమీటర్ల పొడవున కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయలేదనీ దీంతో అంబేద్కర్ సెంటర్ నుండి టి నరసాపురం సినిమా హాల్ సెంటర్ వరకు పంట కాలువను తలపించే విధంగా రోడ్లపైనే వరద నీరు నిలబడుతోందన్నారు, వర్షపు నీరు రోడ్డుపై నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థ లేదనీ దీంతో రోడ్డు బురదమయం అవుతోందని వాహనాల రాకపోకలకు కాలినడకకు కూడా ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉందన్నారు . అలాగే బొర్రంపాలెంనుండి అడ్డరోడ్డు వరకు బొరంపాలెం నుండి కామవరపుకోట రోడ్డు రెండు కిలోమీటర్లు రోడ్డు అద్వానంగా తయారైనది. దయచేసి ఈ సమస్యను కూడా పరిష్కరించడంతో పాటు మండల పరిధిలోన గండిగూడెం, మక్కినవారిగూడెం, లక్ష్మీపురం రోడ్లు కూడా అభివృద్ధి చేయాలని కోరుతున్నాము. డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు



చేయాలని వర్షాకాలం ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా టీ నర్సాపురం ఎర్ర చెరువు ముంపు నివారణ చర్యలు చేపట్టాలి, టి నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి)లో మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలి ఆసుపత్రి ఆవరణలో క్లీన్ అండ్ గ్రీన్ అమలు చేయాలనీ కోరారు.

### ఐఐఎఫ్ టి క్యాంపస్ నిర్మాణ పనులను

# పరిశీలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

## అధికారులు, గుత్తే దారులతో సమీక్ష... పనులు వేగవంతం చేయాలని సూచన

**కాకినాడ,పెన్ పవర్ జులై 20 :**
యు.కొత్తపల్లి మండలం, పొన్నాడ వద్ద 25 ఎకరాల విస్తీర్ణంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రతిష్టాత్మక ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్( ఐ.ఐ.ఎఫ్ టి) క్యాంపస్ నిర్మాణ పనులను శుక్రవారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పరిశీలించారు. ముందుగా ఆయన సంబంధిత అధికారులు, గుత్తేదారుతో కలిసి క్యాంపస్ లో నిర్మాణంలో ఉన్న తరగతి గదులు , హాస్టల్ భవనాలు, ల్యాబ్ తో పాటు ఇతర విభాగాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన అధికారులతో సమావేశమై పనులు పురోగతిపై చర్చించి నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ. 229.81 కోట్ల వ్యయంతో మూడేళ్ల క్రితం క్యాంపస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టగా గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు ఇవ్వకుండా తాత్సారం చేసి నిర్లక్ష్యంగా



వ్యవహరించడంతో కేవలం 20 శాతం పనులు మాత్రమే జరిగాయన్నారు. ఈ దశలో కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత తాను వ్యక్తిగతంగా దీనిపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించడంతో ఏడాదిలోనే 80 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న కేంద్ర ప్రభుత్వ వాటా నిధుల కోసం పలుమార్లు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, సంబంధిత శాఖ అధికారులను కలిసి ఒత్తిడి చేయగా కేంద్రం ఇటీవల రూ. 25 కోట్లు విడుదల చేసిందన్నారు. నిధులు అందుబాటులో ఉన్నందున పనుల్లో వేగం పెంచి క్యాంపస్ ను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలన్నారు.కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల పెండింగ్ నిధుల కోసం తనవంతు ప్రయత్నం చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. క్యాంపస్ నిర్మాణానికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర వాణిజ్య,పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ లకు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపీ సానా సతీష్ బాబు ప్రజాదర్బార్‌కి
# 21 వినతులు
## తక్షణ పరిష్కారానికి ఆదేశం



**కాకినాడ.పెన్ పవర్ జూన్ 20 :**
కాకినాడ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నేడు శుక్రవారం 10వ ప్రజాదర్బార్ ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం వద్ద నిర్వహించారు ప్రజలు,పార్టీ కార్యకర్తలు పాల్గొని తమ సమస్యలను తెలిపారు ఈ రోజు 21 వినతులు స్వీకరించి వాటిలో 3 వ్యక్తిగత వైద్య అర్జీలను అప్పటికప్పుడు పరిష్కరించామని క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ న్యూటన్, తలాటం హరీష్, చింతపల్లి అర్జున్, ముత్యాల అనిల్,లాయర్ దుర్గాప్రసాద్, జిన్నూరు బాబ్జి, పి ఏ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగాంధ్ర పోటీల్లో కాకినాడ కార్పొరేషన్‌కి 9 విభాగాల్లో బహుమతులు




**కాకినాడ. పెన్ పవర్ జూన్ 20 :**
ప్రపంచ యోగ డే సందర్భంగా దేశవ్యాప్తంగా మే 21 నుంచి జూన్ 21 వరకు జరుగుతున్న యోగ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలో కాకినాడ నగరపాలక సంస్థ తొమ్మిది విభాగాల్లో విజేతలుగా నిలిచారు. మే 28 నుంచి 30 వరకు సచివాల స్థాయిలో, జూన్ రెండు నుంచి నాలుగు వరకు స్మార్ట్ సిటీలో కార్పొరేషన్ స్థాయిలో, జూన్ 9 నుంచి 12 వరకు రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ పోటీల్లో కాకినాడ నగరపాలక సంస్థ నుంచి వెళ్లిన అభ్యర్థులు 9 విభాగాల్లో విజేతలుగా నిలిచారు. వీరందరినీ గురువారం కమిషనర్ భావన అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ మేనేజర్ క్రరీ సత్యనారాయణ సమావేశ మందిరంలో అభినందించారు. కార్యక్రమంలో మెప్మా సూపర్డెంట్ సతీష్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీ యోగాడే కు విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి స్వాగతం
### కొత్తపేట బిజెపి కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ

**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 20**
నేడు యోగా దినోత్సవ సందర్భంగా విశాఖ విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు,



ఘన స్వాగతం పలికిన, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవానికి ప్రతి ఒక్కరు పాల్గొని యోగా చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో విశాఖ సముద్ర తీరాన సుమారు 5 లక్షల మందితో బీచ్ రోడ్ లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం ఈ కార్యక్రమానికి దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీని రావడం చాలా సంతోషకరమని అన్నారు.శనివారం ఉదయం అంతర్జాతీయ యోగాడే కార్యక్రమంలో పాల్గొంటున్న తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులతోపాటు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలి

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 20:**
యోగాంధ్ర-25ను క్రమశిక్షణతో పాల్గొనడం ద్వారా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కేవీ సూర్యనారాయణ లు వేర్వేరు ప్రకటన ద్వారా శుక్రవారం పిలుపునిచ్చారు.
ఏలేశ్వరం రూరల్: జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోత్సవము సందర్భంగా ఏలేశ్వరం మండల పరిధిలో గల అన్ని గ్రామ సచివాలయములు, పాఠశాలలు, కమ్యూనిటీ హాలుల నందు సచివాలయ సిబ్బంది శిక్షకులుగా యోగంధ్ర కార్యక్రమం ఉదయం గం. 7 నుండి 07:45 వరకు యోగా కార్యక్రమం జరుగును. ఆయా గ్రామంలో సర్పంచ్ లు, ఎంపీటీసి సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, స్థానిక గ్రామస్తులు హాజరు అయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో ఒక ప్రకటనలో కోరారు.
ఏలేశ్వరం పట్టణంలో: జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోత్సవము సందర్భంగా ఏలేశ్వరం పట్టణ పరిధిలో గల అన్ని గ్రామ సచివాలయములు, పాఠశాలలు, కమ్యూనిటీ హాలుల నందు సచివాలయ సిబ్బంది శిక్షకులుగా యోగంధ్ర కార్యక్రమం ఉదయం గం. 7 నుండి 07:45 వరకు యోగా కార్యక్రమం జరుగును. పట్టణంలో ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ఎంపీటీసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, స్థానిక గ్రామస్తులు హాజరు అయ్యి యోగాంధ్రాను విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో కోరారు.

# జిల్లాలో ఘనంగా రెవెన్యూ దినోత్సవం

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 20 :**
ప్రభుత్వ పాలనలో అత్యంత కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు నిత్యం సేవలు అందించే అవకాశం రెవెన్యూ శాఖకు ఉంటుందని, మారుతున్న కాలానుగుణంగా రెవెన్యూ సేవలను మరింత సమర్ధతతో ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు.
రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన..జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కేఆర్సీ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రత్నకుమారి, పెద్దాపురం ఆర్డీవో కె.శ్రీరమణి ఇతర అధికారులతో కలిసి తోట సుధాకర్ ప్రసాద్ చిత్రపటానికి పూలమా వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జిల్లాలోని వివిధ మండలాల తహశీల్దార్లు, ఇతర సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు. పదవి విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను ఈ సందర్భంగా ఆయన సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అతి ప్రాచీనమైనదన్నారు. ప్రభుత్వ పాలనలో అత్యంత కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు నిత్యం సేవలు అందించే అవకాశం రెవెన్యూ శాఖకు ఉంటుందని ఆయన తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది మారుతున్న కాలానుగుణంగా ప్రజల అవసరాలను తీర్చే విధంగా రెవెన్యూ సేవలను మరింత సమర్థతతో అందించాలన్నారు. పేద, సామాన్య ప్రజలకు అత్యంత చేరువగా రెవెన్యూ సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ సిబ్బందికి సంబంధించి తన దృష్టికి తీసుకువచ్చిన వివిధ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు మాట్లాడుతూ..గత 2024 నుంచి జూన్ 20న రెవిన్యూ దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నామన్నారు. భూమి ఉన్నంతవరకు రెవెన్యూ శాఖ ఉంటుందని, పుట్టుక దగ్గర నుంచి మరణం వరకు రెవెన్యూ శాఖ సేవలు అందిస్తుందన్నారు. స్వాతంత్రం రాకముందు 1786 జూన్ 20న బ్రిటిష్ పాలకులు బోర్డ్ ఆఫ్ రెవెన్యూను ఏర్పాటు చేశారన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా అందిస్తున్న ప్రభుత్వ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ శాఖలో జరిగిన మార్పులకు అనుగుణంగా వివిధ నూతన అంశాలు, చట్టాలపై రెవెన్యూ అధికారులు, సిబ్బంది అవగాహన పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఏపీఆర్ఎస్ఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.శ్రీనాథ్ రావు, జిల్లా ఏపీజీఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.జగన్నాథం, వీఆర్వో అసోసియేషన్ ప్రెసిడెంట్ చిన్నారావు, జిల్లా వీఆర్ఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్బులు, జిల్లా ఆఫీస్ సబార్డినేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.చినపాపారావు, కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్మోహన్, వివిధ మండలాల తహశీల్దార్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల గుండెల్లో ఉన్న జగన్మోహన్ రెడ్డిని
# భూస్థాపితం చేయడం ఎవరి తరం కాదు
### గోరంట్ల వ్యాఖ్యలు సిగ్గుచేటు... జమ్మలమడక నాగమణి

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 20 :**
జగన్మోహన్ రెడ్డిని భూస్థాపితం చేస్తామంటూ చంద్రబాబు ఆయన తల నరికేస్తామంటూ గోరంట్ల చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలను దిగజార్చి హత్యా రాజకీయాలను ప్రోత్సహించే విధంగా ఉన్నాయని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు తాము అభిమానించే నాయకుని కలుసుకోవడం కూడా తప్పే అన్నట్లు చిత్రీకరించే ప్రయత్నంలో కూటమి ప్రభుత్వం ఉందని ఆమె విమర్శించారు. ప్రతిపక్ష నాయకుని యొక్క చావును కోరుకుంటున్నారు అంటే అధికార పక్షం యొక్క ఆలోచన విధానం ఏమిటో ప్రజలకు అర్థం అవుతుందని అన్నారు.ఇటువంటి ఆలోచనలు కలిగిన నాయకులు ఎంతమందిని భూస్థాపితం చేసి తమ అధికారాన్ని కాపాడుకుంటారని ఆమె ప్రశ్నించారు. గతంలో కూడా అయ్యన్నపాత్రుడు జగన్ ఓడిపోయాడు తప్ప చచ్చిపోలేదని వ్యాఖ్యానించారని వీరి ఆలోచన విధానం చూస్తుంటే అధికారం దక్కించుకోవడానికి ఎవరినైనా చంపడానికి కూడా



వెనుకాడరు అనే విషయం అర్థం అవుతుందని అన్నారు. గతంలో చంద్రబాబు కూడా వెన్నుపోటు రాజకీయాల ద్వారా ఎన్టీఆర్ ను భూస్థాపితం చేయడానికి ప్రయత్నించారని అది తన వల్ల సాధ్యం కాదని గ్రహించి నేడు తన పార్టీని అధికారాన్ని కాపాడుకోవడానికి ఆయన విగ్రహాలకు పూజిస్తున్నట్లు నటిస్తున్నారని ఆమె విమర్శించారు. కాపు నాయకులు ఎదగకూడదని ఉద్దేశంతోనే వంగవీటి మోహన రంగాను భూస్థాపితం చేశారని ఇలా చెప్పుకుంటూ పోతుంటే తమ స్వార్థ రాజకీయాల కోసం ఎవరినైనా భూస్థాపితం చేయడానికి చంద్రబాబు వెనుకాడ బోరని ఆమె అన్నారు. జగన్కు ప్రజల్లో ఉన్న అభిమానాన్ని చూసి ఓర్వలేక ఏదో విధంగా ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి రాజకీయాలు చేస్తున్నారని ఆమె అన్నారు. ప్రజల గుండెల్లో ఉన్న జగన్ లాంటి నాయకుడిని భూస్థాపితం చేయడం ఎవరికీ సాధ్యం కాదని ఆమె అన్నారు. చంద్రబాబు, గోరంట్ల, అయ్యన్నపాత్రుడు ల వ్యాఖ్యలను సుమోటోగా పరిగణించి కోర్టులు తమ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డికి రక్షణ కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సన్మాన కార్యక్రమం
## తాహసిల్దార్ సాయిబాబా ఆధ్వర్యంలో

**టీ నర్సాపురం, పెన్ పవర్, జూన్ 20 :**
జూలై 20 రెవెన్యూడేగా ప్రభుత్వం ప్రకటించడంతో శుక్రవారం టీ నర్సాపురం మండల కార్యాలయంలో పలువురు రిటైర్డ్ రెవెన్యూ సిబ్బందికి విఆర్ఓ లకు తాహసిల్దారు సాయిబాబా ఆధ్వర్యంలోఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన అధ్యక్షులు అడపా నాగరాజు మాట్లాడుతూ మండలరెవెన్యూ సిబ్బంది బాగా పనిచేస్తున్నారని అన్నారు. రీ సర్వేలో రైతులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం తాహసిల్దార్ సాయిబాబా మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది ప్రజలకు మరింత దగ్గర కావాలన్నారు. రైతు సమస్యలను




పరిశీలించడంలో మరింత మమేకం కావాల్సి ఉందన్నారు. జననం నుంచి మరణం వరకు రెవెన్యూ సిబ్బంది సేవలు ప్రజలకు ఇవ్వాల్సి ఉందని అన్నారు. ప్రజలకు పరదర్శినిగా పనిచేస్తూ ముందుకు పోవాలని సిబ్బందికి ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ రెవెన్యూ సిబ్బంది దేవరపల్లి బాబురావు, బహదూర్ ,చాట్రాతి విజయానందులకు శాలువాలు కప్పిసన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ఫణి కుమార్ ఆనంద్ ,వల్లి ,తదితర మండల వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## కిర్లంపూడి మండలంలో
# ఘనంగా వికసిత్ భారత్

**కిర్లంపూడి పెన్ పవర్, జూన్ 20:**
బిజెపి జిల్లా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాల మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అమృతకాలం 11 సంవత్సరాల సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమ పాలన, పురస్కరించుకొని కిర్లంపూడి మండలం కృష్ణవరం, సోమవారం గ్రామలలో వికసిత్ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు వికసిత్ భారత్ 2047 ప్రతిజ్ఞ ప్రజలతో చేయించారు.ఈ సందర్బంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు యడాలి రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి కంట కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షులు జల బాబు, జ్యోతుల దుర్గాప్రసాద్, బోనగిరి కాశీ విశ్వనాథం, దొడ్డా అప్పారావు, అద్దాల బాబ్జి,అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఘనంగా రెవెన్యూ డే

<u>ఆలమూరు, పెన్ పవర్, జూన్ 20</u>

మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డేను తాహసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఇన్చార్జ్ డిఎల్పిఓ ఎంపీడీవో ఏ.రాజు మాట్లాడుతూ శాఖల్లో అతి ముఖ్యమైనది రెవెన్యూ శాఖ అన్నారు. దీని పరిధిలోని మిగిలిన అన్ని శాఖలు మిళితమై ఉంటాయని ఆయన వివరించారు. అలాగే తాహసిల్దార్ ప్రకాష్ బాబు మాట్లాడుతూ థామస్ మనో అనే ఆంగ్లేయుడు మన దేశంలో మొట్ట



మొదటగా ఈ రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అప్పటినుంచి ఈ వ్యవస్థ ప్రభుత్వానికి రైతులకు వారధిగా పనిచేస్తూ వస్తుందన్నారు. అలాగే పలువురు వక్తలు రెవిన్యూ వ్యవస్థపై మాట్లాడారు. అనంతరం పదవీ విరమణ చేసిన పలువురు రెవెన్యూ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భూ సర్వే డీటీ మంగారావు, మండల సర్వేయర్ ప్రభావతి, ఆర్ఐ రామాయమ్మ, బి గుమస్తా సుబ్రహ్మణ్యం, వీఆర్వోలు రైతులు పాల్గొన్నారు.

# మండల డిటికి జిల్లా ఉత్తమ సేవ అవార్డు

<u>ఆలమూరు, పెన్ పవర్, జూన్ 20</u>

స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తాహాసిల్దార్ సుబ్బరాజుకు జిల్లా ఉత్తమ సేవ అవార్డు వరించింది. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. అలాగే నవాబుపేట వీఆర్వోగా సేవలు అందిస్తున్న జి.రామకృష్ణ జిల్లా ఉత్తమ సేవ అవార్డు కు




ఎంపిక కాగా ఆయన అవార్డు అందుకున్నారు. దీంతో వారు ఇరువురిని తాహసిల్దార్ ప్రకాష్ బాబు, ఎంపీడీవో ఏ.రాజు, ఆలమూరు డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరరావు, వంటిపల్లి సతీష్,కాలా జయరాజు, తదితరులు అభినందనలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీనివాసుని శోభాయాత్ర



<u>ఆలమూరు, పెన్ పవర్, జూన్ 20</u>

తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు అధికారి శ్రీ పగడాల ఆనంద తీర్థాచార్యుల నేతృత్వంలో జొన్నాడ శ్రీ వైట్ల చిన వెంకన్న కళ్యాణ మండపంలో జరుగుతున్న శ్రీ పురందరదాసుల సంకీర్తన శిక్షణా తరగతులు భక్తజన కోలాహలాన్ని తలపించాయి. మూడవ రోజైన శుక్రవారం జొన్నాడ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నుంచి మొదలైన శోభాయాత్ర ఆద్యంతం భక్తి తన్మయత్వాన్ని రేకెత్తించింది. పురందర ప్రశస్త అవార్డు గ్రహీత ఏ ఎం స్వామి, జొన్నాడ లోని రెండు భజన మండళ్ళ సభ్యులతో పాటుగా వివిధ ప్రాంతాల నుంచి శిక్షణా తరగతులకు హాజరైన భజన మండలి సభ్యులు కోలాటం, భక్తి సంకీర్తనలు, గోవింద నామస్మరణ చేసుకుంటూ గ్రామమంతా ఊరేగారు. ఈ కార్యక్రమంలో గొలుగూరి ఈశ్వర్ రెడ్డి, తాడి శ్రీనివాసరెడ్డి( బట్టి శ్రీను), గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి), అయినవిల్లి సత్తిబాబు గౌడ్ తదితరులు పాల్గొని శోభాయాత్రను ముందుండి నడిపించారు.

# ఏపీఈఏపీసెట్ ర్యాంకర్ కు అభినందన

<u>ఆలమూరు, పెన్ పవర్, జూన్ 20</u>

ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యసించి ఇటీవల విడుదలైన ఫలితాల్లో 914 మార్కులతో పాటు, ఏపీఈఏపీసెట్ లో 11,776 ర్యాంకు సాధించిన వాకా అమృతకు గురువారం ప్రిన్సిపాల్ నల్లమిల్లి సురేష్ రెడ్డి, ఆలమూరు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ గుణ్ణం వీర్రాజు,జాయింట్ సెక్రటరీ గారపాటి త్రిమూర్తులు చేతుల మీదుగా ఘన సత్కారం నిర్వహించారు. దుశ్శాలువా కప్పి, బహుమతులు అందించి అభినందించారు. ప్రభుత్వ కళాశాలలో విద్యాభ్యాసం చేసి కార్పోరేట్ కళాశాలలతో సమానంగా ర్యాంకు సాధించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నైపుణ్యం కల్గిన అధ్యాపకులు అందుబాటులో ఉండటంతో పాటుగా, ఉచిత విద్య, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందుబాటులో ఉందని, చుట్టుప్రక్కల గ్రామాల తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ కళాశాలలో చేర్చి ఇక్కడ లభిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.



# ఆర్ అండ్ బి రహదారిలో డ్రైనేజ్ గొయ్యి

## మండల కేంద్రంలో ప్రమాదపుటంచున ప్రయాణాలు..

## పట్టించుకోని అధికార యంత్రాంగం

<u>ఆలమూరు, పెన్ పవర్, జూన్ 20</u>

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రహదారులకు మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు.ఇందులో పలు రహదారులు అభివృద్ధికి నోచుకున్నాయి.దీంతో రహదారిపై వాహన ప్రయాణాలు వేగం పుంజుకున్నాయి. ఇందులో భాగంగానే జొన్నాడ మండపేట ఆర్ అండ్ బి రహదారిపై ఉన్న గోతులను మరమ్మత్తులు చేపట్టి పూర్తి చేశారు. అయితే ఈ క్రమంలో మండల కేంద్రంలోని మెయిన్ స్కూల్ ఎల్ టర్నింగ్ లో ఏర్పడిన డ్రైనేజీ గొయ్యికి మరమ్మత్తులు చేపట్టకుండా విస్మరించారు. దీంతో నిత్యం పలు వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. అలాగే టర్నింగ్ లో ఉన్న గొయ్యిని చూసుకోకుండా వాహన చక్రాలు అందులో ఇరుక్కుపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొట్టిన ఘటనలో రాత్రులు ఎన్నో సంభవిస్తున్నాయి. కళ్ళ ముందు ఇంత జరుగుతున్న



అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడాన్ని స్థానికులతో పాటు వాహనదారులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం టాటా ఏసీ వ్యాన్ లోడుతో వెళుతూ ఆ గొయ్యిని తప్పించే క్రమంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో వాహనం పాక్షింగా దెబ్బతిని డ్రైవర్ మాత్రం ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రహదారికి మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



**ప్రమాదానికి ఈ గొయ్యే కారణం..**

రహదారిలో ఈ గొయ్యి కారణంగానే మా వాహనం ప్రమాదానికి గురైందని డ్రైవర్ ఆవేదన చెందారు. ఇకనైనా అధికారులు స్పందించి వేగంగా ఆ గొయ్యికి మరమ్మత్తులు చేపట్టాలని బాధితుడు విజ్ఞప్తి చేశారు.

**కల్వర్టు విస్తరణ చేయాలి...**
**వి.వెంకటరమణ, ఆర్ అండ్ బి ఏఈ**

మండల కేంద్రంలో డ్రైనేజీ కల్వర్టు కు గొయ్యి పడిన మాట వాస్తవమే. గతంలో వేసిన డ్రైనేజీ శిథిలమై కల్వర్టు మరమ్మత్తులకు వచ్చింది. ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు నివేదించాం. ప్రస్తుతం రహదారి మరమత్తులకు టెండర్ల ప్రక్రియ జరుగుతుంది. పూర్తయిన వెంటనే రహదారితో పాటు డ్రైనేజీ కల్వర్టుకు మరమ్మత్తులు చేపడతాం.

## జాయింట్ పట్టాదారుల విభజన కార్యక్రమంపై

# అవగాహన సదస్సు

<u>కె గంగవరం పెన్ పవర్ జూన్ 20:</u>

భూముల రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో జాయింట్ పట్టాదారులుగా నమోదైన భూముల విభజన చేయడానికి ప్రభుత్వం వెలుసుబాటు కల్పించిందని దీనిపై కే గంగవరం మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద అమలాపురం ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలో గ్రామ సచివాలయం సర్వేలకు జాయింట్ పట్టదారులవెలుసుబాటు కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామంలోని జాయింట్ భూములను విభజన చేయడానికి ప్రభుత్వం ఒక అవకాశం కల్పించింది. గతంలో జాయింట్ భూములను విభజన చేయడానికి 540 రూపాయలు రుసుములు తీసుకునేది. ఇప్పుడు నామమాత్రంగా 50 రూపాయలు రుసుము గ్రామ



సచివాలయంలో చెల్లించి ఈనెల 30 తేదీల్లోపు దరఖాస్తు చేసుకోవాలని ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ శ్రీనివాస్ తెలిపారు. దీని సద్వినియోగం చేసుకుని జాయింట్ పట్టాలను విడివిడిగా విభజన చేయించుకోవాలని కోరారు. దీనివల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ ఎన్ శ్రీనివాస్, కె గంగవరం ఆర్ ఎస్ డి టి, కే మురళీకృష్ణ, కె గంగవరం ఎంఎస్ ఎస్ పావని గ్రామ సర్వేలు తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తుల నిమిత్తం 30 లక్షలు కేటాయించారు..

## జిల్లాపరిషత్తు చైర్మన్ కత్తెర హె నీ క్రిస్టినా..

<u>పెన్ పవర్, గుంటూరు, జూన్. 20:</u>

గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను శుక్రవారం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్తు చైర్మన్ కత్తెర హె నీ క్రిస్టినా పరిశీలించారు. జిల్లా పరిషత్తు కార్యాలయం నిర్మించి 60 ఏళ్లకు పైగా అయింది. దీంతో కార్యాలయంలో చాలా చోట్ల స్లాబుల పెచ్చులు ఊడి పగుళ్లు ఇచ్చి సిబ్బందికి ఇబ్బందికరంగా మారడంతో మరమ్మత్తుల నిమిత్తం 30 లక్షలు కేటాయించారు. దీంతో కార్యాలయంలోని కారిడార్, స్లాబ్ ,మరుగుదొడ్లు మరమ్మతులు చేపట్టారు. చైర్మన్ క్రిస్టినా వీటిని పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గతంలో పలు సందర్భాల్లో పెచ్చులూడి పడిన సంఘటనలు ఉండటంతో వెంటనే మరమ్మత్తులు చేయటానికి ఆమె ఆదేశాలు జారీ చేశారు. జరుగుతున్న పనుల పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జాయింట్ పట్టాదారుల భూముల విభజనకు అవకాశం

## మండల సర్వేయర్ ప్రభావతి..



<u>ఆలమూరు, పెన్ పవర్, జూన్ 20</u>

భూముల రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో వెబ్ ల్యాండ్ 2.0లో జాయింట్ పట్టాదారులుగా నమోదైనవారి భూముల విభజన చేయడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని శుక్రవారం తహసిల్దార్ కేజే ప్రకాష్ బాబు, మండల సర్వేయర్ ప్రభావతి తెలిపారు.రీ సర్వే పూర్తయిన వెబ్ ల్యాండ్ 2.0లో జాయింట్ పట్టాదారులుగా నమోదైన భూ యజమానులు భూ విభజన నిమిత్తం ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.గతంలో రూ.500లుగా నిర్దేశించిన రుసుమును మినహాయించినట్లు తెలిపారు. నామ మాత్రపు రుసుము రూ.50లను గ్రామ సచివాలయంలో చెల్లించి, ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. రుసుము మినహాయింపు ఈ నెలాఖరు వరకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకుని జాయింట్ పట్టాలను విడివిడిగా విభజన చేయించుకోవాలని కోరారు. దీని వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలైన అన్న దాత సుఖీభవ,తల్లికి వందనం వంటివిపొందవచ్చున్నారు.

# మండల ఏ.పి.ఓ.గా రెడ్డి బాబు బాధ్యతలు చేపట్టారు

## -ఉపాధి హామీ కార్యాలయం సిబ్బంది



<u>వి.ఆర్.పురం పెన్.పవర్.జూన్.20</u>

వి.ఆర్.పురం మండల ఏ.పి.ఓ.గా రెడ్డి బాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.రాజవొమ్మంగి నుండి బదిలీపై వి. ఆర్.పురం మండలానికి వచ్చిన ఏ.పి.ఓ.రెడ్డిబాబు కు ఉపాధిహామీ కార్యాలయం సిబ్బంది.స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు.మండల ప్రజలకు అందుబాటు లో ఉంటూ విధులు నిర్వహిస్తానని,మండల ఏ.పి.ఓ.మీడియాకు తెలిపారు

# పేకాట శిబిరం పై దాడి ఐదుగురు అరెస్ట్

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరు వ్యక్తులు అరెస్టు


<u>ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 20</u>

మండల కేంద్రమైన ఆత్రేయపురంలో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో ఎస్సై ఎస్ రాము, తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేయగా పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులో తీసుకుని 2330 రూ, స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు. శుక్రవారం ఆత్రేయపురం సెంటర్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ ఎస్సై ఎస్ రాము సన్ సిబ్బందితో వాహనాలు చెక్ చేయగా, ఇద్దరు వ్యక్తులు మందు త్రాగి బండి డ్రైవ్ చేస్తున్న వ్యక్తులను డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ ఎస్.రామ్ తెలిపారు.

# మంత్రి కొల్లు రవీంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన విక్కుర్తి

<u>పెన్ పవర్ చల్లపల్లి జూన్ 20</u>

గనులు, భూగర్భ శాస్త్ర, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్రకు ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాస రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు.కొల్లు రవీంద్ర జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం మచిలీపట్నంలోని కొల్లు రవీంద్ర స్వగృహంలో కలిసిన విక్కుర్తి శ్రీనివాస్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్రతో శ్రీనివాస్ కొద్దిసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల నుంచి మచిలీపట్నం నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత రవీంద్ర కే దక్కుతుందన్నారు. తాను నిర్వహిస్తున్న శాఖలకు వన్నె తెచ్చే విధంగా మంత్రి రవీంద్ర పాలన సాగిస్తున్నారని ఈ సందర్భంగా రవీంద్ర సేవలను శ్రీనివాస్ కొనియాడారు.



# గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర

<u>పెన్ పవర్, గుంటూరు, జూన్. 20:</u>

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 28వ డివిజన్ లో హౌసింగ్ బోర్డు కాలనీ “0” లైన్ లో రూ 34 లక్షలతో సీసీ డ్రైన్లు, వెంకటరమణ కాలనీ 4వ లైన్ అండ్ 5వ లైన్ లలో రూ.50 లక్షలు, సీతమ్మ కాలనీ “0” లైన్ అడ్డరోడ్లు సిసి రోడ్లు, డ్రైనుల రూ.50 లక్షలు మొత్తం రూ. 1కోటి 34లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది. నియోజకవర్గవ్యాప్తంగా అన్ని డివిజన్లలో పనులు చేస్తున్నాము. వైసీపీ కార్పొరేటర్లు గెలిచిన చోట కూడా పక్షపాతం చూపకుండా అభివృద్ధి చేస్తున్నాము. 28వ డివిజన్ లో ఇప్పటికే భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టాము. అదేవిధముగా ఈ డివిజన్ లో ఉన్న పార్కును మున్సిపల్ లేదా ఎంపీ నిధులతో అభివృద్ధి చేసి ఈ డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తయారు చేస్తాము. మేయర్ కోవెలమూడి రవీంద్ర (నానీ) మాట్లాడుతూ..28వ డివిజన్ లో గడిచిన 5 ఏళ్ళ కాలంలో అభివృద్ధి కుంటుపడింది. ఎమ్మెల్యే గళ్లా మాధవి గెలిచిన తరువాత కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో ప్రతి డివిజన్ ను అభివృద్ధి చేశారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవికి మున్సిపాలిటీ తరపున నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తాము. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తెల్లగోర్ల అప్పారావు (ఏపీ యాదవ్), మదమంచి శ్రీనివాస్, మామిడి రామారావు, నల్లూరి శ్రీనివాస్, ఉండవల్లి సాంబశివరావు, రవి, పగడాల రాము, కన్నా, మాధవి రావు, రఘు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసిన నర్సీపట్నం జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర...



**నాతవరం,పెన్ పవర్ (జూన్ 20)**రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర శుక్రవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువతో సత్కరించారు. అనంతరం మంత్రి మనోహర్ తో నర్సీపట్నం నియోజకవర్గ పార్టీ విషయాలపై కొద్ది సేపు చర్చించారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతంకు తీసుకోవాల్సిన చర్యలను మనోహర్ సూచించినట్లు సూర్యచంద్ర చెప్పారు.

## గురుకుల కళాశాలల్లో సీట్లు పెంపునకు చర్యలు తీసుకోవాలి

జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 20:**గిరిజన విద్యార్థులకు గిరిజన గురుకుల కళాశాలల్లో ఎక్కువ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం ఇంటర్మీడియట్ స్థాయిలో అదనపు సీట్లు కేటాయించాలని జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి ప్రభుత్వాన్ని కోరారు.గురుకుల విద్య సంస్థలపై గిరిజన విద్యార్థుల ఆసక్తి రోజు రోజుకు పెరుగుతుండగా, వారికి అందుబాటులో సీట్ల కొరత తలెత్తుతోందని ఆమె అన్నారు. ప్రతీ ఆసక్తిగల గిరిజన విద్యార్థికి ఈ సంస్థల్లో విద్యా అవకాశాలు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని ఆమె విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, ఏకలవ్య మోడల్ స్కూల్‌లు, కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు) వంటి పాఠశాలల్లో కూడా సీట్లు పెంచి, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేయూత ఇవ్వాలని ఆమె కోరారు. ప్రభుత్వ అధికారులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తక్షణమే చర్యలు చేపట్టాలని టిఎన్ఎస్ఎఫ్ తరపున ముక్కలి కళ్యాణి డిమాండ్ చేశారు.

## రెవెన్యూ డే వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**గుమ్మలక్ష్మీపురం జూన్ 20. పెన్ పవర్.** మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయంలో శుక్రవారం నాడు ఎమ్మార్వో అప్పారావు ఆధ్వర్యంలో ఘనంగా రెవెన్యూ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ఈ కార్యాలయం ద్వారా మండల ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్న రెవెన్యూ సిబ్బందికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. సీనియర్ రెవెన్యూ ఉద్యోగి పువ్వుల పెంటయ్య ను సాలువ తో సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శనరావు, ఏఎంసీ చైర్ పర్సన్. కడ్రక కళావతి, గుమ్మలక్ష్మీపురం సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్రావు, గిరిజన నాయకులు నిమ్మక సింహాచలం, చెముడుగూడ ఎంపీటీసీ.మండంగి రమణ, రెల్ల సర్పంచ్ మండంగి శంకర రావు.రెవెన్యూ.ఎం.పీ.డీ.వో. మరియు పంచాయితీ సిబ్బంది. అలాగే సచివాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## చిరుమాను చెట్టు నుంచి జారి పడిన యువకుడు మృతి



**కొయ్యూరు, పెన్ పవర్, జూన్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం మంప పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బూదరాళ్ల పంచాయతీ, బాలరేవుల గ్రామానికి చెందిన మెట్టడం రాజుబాబు (31) అనే యువకుడు తేనె కోసం చిరుమాను చెట్టెక్కిన సమయంలో ప్రమాదవశాత్తు జారి పడటంతో తీవ్ర గాయాలవల్ల మృతి చెందాడు. ఈ ఘటన జూన్ 11న రాత్రి 8:00 గంటల సమయంలో జువ్వరేవుల కొండ ప్రాంతంలో జరిగింది. తేనె పట్టు కనిపించడంతో చెట్టెక్కిన రాజుబాబు, కాలుజారి కిందపడిపోయారు. దీంతో ఆయన తల వెనుక భాగానికి, నడుము భాగానికి తీవ్ర గాయాలు అయ్యాయి.సంఘటనా స్థలానికి చేరుకున్న గ్రామస్తులు మెట్టడం పండు దొర, పోయివా నాగేశ్వరరావు, రామారావు, పలాస వెంకట్రావులు బాధితుడిని ఇంటికి తీసుకొచ్చారు. అనంతరం అతని అన్న మెట్టడం కృష్ణ అంబులెన్స్ ద్వారా రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి, తరువాత విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు.అయితే, చికిత్స పొందుతున్న రాజుబాబు జూన్ 19వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనపై రాజుబాబు కుటుంబ సభ్యులు ఎలాంటి అనుమానం లేదని పేర్కొన్నారు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనగా భావిస్తున్నామని తెలిపారు.ఈ మేరకు మృతుని అన్న మంప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసును నమోదు చేసిన ఏఎస్ఐ జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం నేతృత్వంలో దర్యాప్తు కొనసాగుతోంది. సీఐ కొయ్యూరు ,ఎస్ఐ ఆదేశాల మేరకు విచారణ కొనసాగుతున్నది.

# జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ ఆలయంలో పూజలు



ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాదం



**బిమిలి ,పెన్ పవర్, జూన్ 20** :మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గా లమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీవిశ్వావసు నా మ సంవత్సరం గ్రీష్మ ఋతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం దశమి శుక్రవారం సందర్భంగా ఉద యం అమ్మవారికి నిత్య అర్చనలతో ప్రారంభమై కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు నిర్వహిం చి కర్పూర హారతి నీరాజన మంత్ర పుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశా రు సాయంత్రం వేళలో అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యే కంగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పిం చి కర్పూర హారతి సమర్పించి భక్తులకు తీర్థప్ర సాదాలు అందజేశారు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో దీపారాధన సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎండాడ వాస్తవ్యులు వెంకట సుబ్బరాజు, లక్ష్మీ దుర్గా దంప తులు మరియు పి.యం.పాలెం వాస్తవ్యులు జగన్నాధ వర్మ, దీప్తి దంపతులు ఏర్పాటు చేసిన పులిహోర, తీపి బూంది ప్రసాదాలు అమ్మవారికి నివేదించి అనంతరం భక్తులకు పంపిణీ చేశారు ప్రతీ శుక్రవారం కనీసం వంద మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ సంకల్పంలో భాగంగా ఈరోజు శుక్రవారం చంద్రంపాలెం వాస్తవ్యులు రిటైర్డ్ ఆర్.టి.సి. ఎంప్లాయ్ వై.యన్.రావు, వరలక్ష్మి దంపతులు కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయం తో ఆలయంలో (200) రెండు వందల మంది భక్తులకు, పేదలకు అన్న ప్రసాదం (అన్నసంత ర్పణ) నిర్వహించారు.

ఈ కార్య క్రమంలో ఈరోజు అన్న ప్రసాదం ధాత వై.యన్.యన్. రావు, ఆర్.టి.సి.రిటైర్డ్ డి .ఎం శ్రీనివాసరావు, శ్రీదుర్గాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాస రావు, జాయింట్ సెక్రటరీ పిళ్లా మోహన్ శివకృష్ణ, సభ్యులు పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిళ్లా సన్యాసిరావు, మరుపిల్లి ఆనంద్, కేశనకుర్తి అప్పారావు, పిళ్లా రాజు, చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా సత్యన్నారా యణ ముఖ్య సభ్యులు పిళ్లా పోతరాజు, పిళ్లా అప్పారావు, పి.వెంకటరమణ, పిళ్లా అప్పన్న, బొల్లు అప్పారావు, పిళ్లా రాజు, సుందర శ్రీను, పిళ్లా తమ్మి నాయుడు, యస్.శ్రీను, పోతిన రాంబాబు, పి.యల్.యన్.గుప్తా, ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణారుణ పతాకాలతో మావోయిస్టు అరుణ వీడ్కోలుయాత్ర





- ఘన నివాళి అర్పించిన వామపక్ష పార్టీలు
- ప్రజాసంఘాలు
- ప్రముఖులలోవీక్షణం పత్రిక సంపాదకులు ఎన్ వేణుగోపాల్
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యనారాయణమూర్తి
- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్

**పెందుర్తి, పెన్ పవర్, జూన్ 20** :మావోయిస్టు పార్టీలో మూడు దశాబ్దాలకు పైగా పనిచేసి ఆదివాసీల, పీడిత ప్రజల అభిమానా న్ని గడించి అటవీ ప్రాంతంలో పనిచేస్తున్న చైత న్య అలియాస్ మావోయిస్టు అరుణను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న కగార్ ఆపరేషన్ బలిగొన్న విషయం విదితమే. రంపచోడవరంలో ఏరియా ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించి భౌతికాయాన్ని బంధువుల కు అప్పగిస్తే పెందుర్తి మండలం కరకవానిపాలెం లో ఈ రోజు కుటుంబ సభ్యులు,అమరుల బంధుమిత్రులు కమిటీ అంతిమ వీడ్కోలు విప్ల వ సాంప్రదాయంలో ఉత్తేకరంగా నిర్వహించారు.

కరకావాని పాలెం శివారులో టెంట్ వేసి 3 గంట ల పాటు సభ నిర్వహించారు. వీక్షణం పత్రిక సంపాదకులు ఎన్ వేణుగోపాల్ మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు మార్చి 2026 లోపు మావోయిస్టులందరినీ నిర్మూలిస్తామని చెప్పే అధికారాన్ని ఏ చట్టము ఇవ్వలేదని, ప్రజ లు చైతన్యవంతులై ఈ నేరపూరిత విధానాల ను ప్రశ్నించాలని కోరారు.సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి మాట్లా డుతూ కగార్ ఆపరేషన్లు, హత్యలు ఉద్యమా లను నిర్మూలించలేవని చరిత్ర అనేక సార్లు రుజువు చేసిందని, శ్రీకాకుళం సాయిధ రైతాంగ పోరాటాన్ని నాడు అణిచి వేసామని నక్సలిజా న్ని నిర్మూలించామని ముఖ్యమంత్రి వెంగళరా వు ప్రకటించాడని, కానీ ప్రజలకు కష్టాలు బాధ లు ఉన్నంతవరకు విప్లవోద్యమాలు విస్తరించి కొనసాగుతూ ఉంటాయని పాలకులు గ్రహించా లని చెప్పారు. సి పిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ మాట్లా డుతూ కామ్రేడ్ అరుణ గాజర్ల రవి నంబాల కేశవరావు లాంటి తమ ప్రాణ త్యాగాల ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేకమైన వ్యతిరేక నిర్ణయా లకు తలవంచేది లేదని నిరూపించారని అన్నా రు వారి కుటుంబాలు కూడా వారి బంధువులైన మావోయిస్టులను లొంగదీసుకోవడానికి ప్రయ త్నం చేసినప్పుడు స్థిరమైన దృఢమైన వైఖరుల ను ప్రదర్శించారని అవి ఆదర్శవంతమైనవని అన్నారు,వక్తలందరూ ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీల నివాస ప్రాంతాలను , జీవనోపాధు లను దెబ్బతీసే ప్రయత్నం ప్రభుత్వాలు చేస్తు న్నాయని విమర్శించారు. ఆదివాసుల మావో యిస్టుల హత్యలను తక్షణమే ఆపివేసి శాంతి చర్చలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్పొరేట్ల కు అడవులను కట్టబెట్టే విధానాలను విడనాడా లని డిమాండ్ చేశారు.తదనంతరం అరుణ పతాకాల రెపరెపలతో కరకవాని పాలెంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ప్రజా కళామండలి అరుణోదయ కళాకారులు తమ విప్లవ గేయా లతో ఉద్రూతలూగించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ విశాఖ విజయ నగరం జిల్లాల ఏరియా కమిటీ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్య దర్శి రెహమాన్, అమరుల బంధుమిత్రుల కమిటీ రాష్ట్ర కార్యదర్శి పద్మ కుమారి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఏ విమల, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటలక్ష్మి, మహిళా చేతన అధ్యక్షులు కే పద్మ, చైతన్య మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు కే లలిత, రాజకీయ ఖైదీల విడుదల కమిటీ ప్రతినిధి కే పద్మ, భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు టి శ్రీరామ్మూర్తి, దళిత విముక్తి కన్వీనర్ యస్ వి రమణ మాట్లాడి నివాళి అర్పించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి ఏడుకొండలు బి రామకృష్ణ తదితరులు డప్పు దరువులతో ఆట పాటలతో నివాళి అర్పించారు.

## కొంగపాకలు,గంగవరం గ్రామాలలో దర్తి అబ జన్ బగీదరి అభియాన్ కార్యక్రమం





ప్రజలకు అవగాహన కల్పించిన ఎంపీపీ,అధికారులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండ పంచాయతీలో కొంగ పాకలు, గంగవరం గ్రామాలలో స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు ఆధ్వర్యంలో ఎంపీపీ బోయిన కుమారి, ప్రత్యేక అధికారి గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు పర్యవేక్షణలో జన జాతీయ గౌరవ వర్ష్ వేడుకలలో భాగంగా దర్తి అబ జన్ బగీదరి అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.ప్రతి ఆదివాసీ కుటుంబానికి పక్కా ఇల్లు, తాగునీటి సరఫరా, విద్యుత్, మరియు ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యం. ఆర్థిక స్వావలంబన కౌశల అభివృద్ధి, స్వరాజ్య ఉపాధి అవకాశాలు, మరియు వ్యవసాయ సహాయం ద్వారా ఆదివాసీ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం.విద్య మరియు ఆరోగ్యం ఆదివాసీ విద్యార్థులకు గుణాత్మక విద్య, స్కాలర్‌షిప్‌లు, మరియు ఆరోగ్య సేవలు అందించడం. మౌలిక సదుపాయాలు: ఆదివాసీ గ్రామాలకు పక్కా రోడ్లు, మొబైల్ కనెక్టివిటీ, మరియు ఆరోగ్య, పోషణ, మరియు విద్యా మౌలిక సదుపాయాలు అందించడం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోత దేముడు, ఎంపీటీసీ మాడి రామన్న పంచాయితీ కార్యదర్శి సిహెచ్ రాజ్యలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ పి.చిట్టి పడాల్,వైస్ సర్పంచ్ నారాయణ, కూటమి నాయకులు శోభ జగన్, పోతురాజు గోవిందరాజు,దొర, పేసా అధ్యక్షులు చిట్టిబాబు, గ్రామ పెద్దలు నాగేశ్వరరావు, పుల్లయ్య,బుజ్జి,ఆశ అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలు కనుగుణంగా సామరస్యం మరియు శాంతి కోసం యోగా

- యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవితం




**బిమిలి,పెన్ పవర్, జూన్ 20** :అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీ య యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా యోగాంధ్ర కార్యక్రమం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో లక్ష్యాలు కనుగుణంగా సామర స్యం మరియు శాంతి కోసం యోగా అనే నినా దంతో కార్యక్రమాన్ని నిర్వహించినారు. అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీమంత్రి, ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా వలన శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యానికి యోగాభ్యాసము సులువైన సాధనమని శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కళాశాలలో యోగా భ్యాస ప్రదర్శన నిర్వహించినారు. అవంతి కళాశాలలో జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలను ప్రదర్శించారు. యోగాలో వివిధ యోగ భంగిమల ప్రాముఖ్యతను వివరిం చారు 2025 యోగాంధ్ర లక్ష్యాలను నొక్కి చెప్పారు. సమగ్ర ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు యోగాను వారి దినచర్యలో భాగంగా చేర్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ , కళాశాల డైరెక్టర్ డా. ఏ. చంద్రశే ఖర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షరీఫ్ , ఫిజికల్ డైరెక్టర్స్, అధ్యాపకులు, భోదన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## డీఐజీ, ఎస్పీ సూచనలు మేరకు..

- యోగాంధ్ర - 2025 కార్యక్రమానికి సంబంధించి ట్రాఫిక్ ఏర్పాట్లు ఏర్పాట్లపై





**విశాఖపట్నం, పెన్ పవర్, జూన్ 20 :** యోగాంధ్ర - 2025" కార్యక్రమం నేపథ్యంలో, విశాఖలోని పీ.ఎం. పాలెం, ఎన్.వి.పి లా కాలేజ్, పనరోమా హిల్స్, ఆదానీ హిల్ పాయింట్‌ల వద్ద ట్రాఫిక్ మరియు భద్రతా ఏర్పాట్లను పరిశీలించేందుకు డీఐజీ విజయరావు, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. బస్సులను నిర్దేశిత ప్రదేశాల్లో క్రమబద్ధంగా పార్క్ చేయాలని, విద్యార్థులు మరియు ప్రజలు తమ తమ కంపార్ట్మెంట్లకు సులభంగా చేరుకునే విధంగా మార్గాలు ఏర్పాటుచేయాలని, ట్రాఫిక్ మరియు భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదనంగా, అధికారులు మరియు సిబ్బంది పరస్పర సమన్వయంతో, పూర్తి ప్రణాళికతో, నిర్వాహక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

# యోగాంధ్ర హాజరు లక్ష్యాన్ని మించాలి



మంత్రి సవిత, చీఫ్ విప్ జీవీ, ఎమ్మెల్యే గంటా



**భీమిలి, పెన్ పవర్,జూన్ 20** :భీమిలి నుంచి లక్ష్యానికి మించి యోగాంధ్రకు జనం తరలి వచ్చేట్టు చూడాలని మంత్రి సవిత, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. భీమిలి టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరోగ్యం కోసం అందరూ యోగాను జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. యోగాంధ్రకు 5 లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నప్పటికీ.. ప్రజల స్పందన చూస్తుంటే అంతకు మించి రావచ్చని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో బస్సుల్లో జనసమీకరణ చేసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఒక్కో బస్సుకు ప్రభుత్వం తరపున ముగ్గురు.పార్టీ తరపున ముగ్గురు సహాయకులుగా అందుబా టులో ఉంటారని తెలిపారు. భీమిలి నియోజక వర్గం నుంచి 60 వేల మందికి తక్కువ కాకుండా జన సమీకరణ జరగాలన్నారు. నిర్దేశించిన కంపార్ట్ మెంట్లకు తెల్లవారు జామునే చేరుకోవా లని కోరారు. అనంతరం భీమిలి.చేపలుప్పా డ.లా కాలేజీ.తదితర ప్రాంతాల్లో యోగాంధ్ర ఏర్పాట్లను పరిశీలించారు.

## శ్రీశ్రీశ్రీ విగ్నేశ్వర శిరిడి సాయి దేవాలయ 15 వ వార్షికోత్సవం

మహా అన్నసమారాధన లో పాల్గొన్న టీడీపి యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నంజూన్20:**ఆరిలోవ 12 వ వార్డు లీలా సుందరయ్య నగర్ లో శ్రీ విఘ్నేశ్వర అభయాంజనేయ దత్తాత్రేయ సహిత శిరిడి సాయి దేవాలయ15 వ వార్షికోత్సవం మూడు రోజులుగా ప్రత్యేక పూజలు హెూమం, సాంస్కృతిక కార్యక్రమాలు

మహా అన్న సమారాధన కార్యక్రమం అనంతరం స్వామివారి పల్లకి సేవ తిరువీధి కార్యక్రమం నిర్వహించామని అన్న సమారాధన కార్యక్రమానికి టిడిపి యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర ముఖ్య పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారని గ్రామ అధ్యక్షులు మరియు విశాఖ జిల్లా పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు తెలిపారు.

స్వామివారి 15వ వార్షికోత్సవ సందర్భంగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి గ్రామ ఆలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు పూడి శ్రీనివాసరావు,బండారు శంకర్రావు,చప్ప సూర్య కుమార్,కర్రి కృష్ణ,వేమలి ఈశ్వరరావు,పందిరి నర్సింగు, నిరుజోగి అవతారం,శిమ్మ అప్పన్న,బండారుసన్యాసిరావు.వరి సన్యాసప్పుడు,పాసిలి సన్యాసినాయుడు,రొంగలి సూర్యారావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బలపం పంచాయతీలో ఉపాధ్యాయుడు లేని పాఠశాల

- గిల్లాల బంధ గ్రామంలో ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు రాక, ఇంటి బాట





**చింతపల్లి పెన్ పవర్ జూన్ 20 :-** చింతపల్లి మండలం బలపం పంచాయతీ పరిధిలో గిల్లాల బంధ ప్రాథమిక పాఠశాలలో మాత్రం ఇప్పటికీ తరగతులు ప్రారంభం కావడం లేదు.వేసవి సెలవులు ముగిశాక పాఠశాలలు తిరిగి ప్రారంభమై దాదాపు పది రోజులు గడుస్తున్నా, ఈ పాఠశాలలో 12 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల నియామకం జరగకపోవడం గమనార్హం.ఉపాధ్యాయులు లేని పరిస్థితిలో విద్యార్థులు మట్టినేలపై కూర్చుని, ఉపాధ్యాయులు వస్తారన్న ఆశతో రోజూ పాఠశాల బాట పడుతున్నారు. తాళపు తలపందిరిలో, కనీస వసతుల్లేని ఈ పాఠశాలలో విద్యార్థులు ఎదురుచూపుల్లో నిలిచిన దృశ్యం హృదయాన్ని కలచివేస్తోంది.గతేడాది ఈ పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసిన ఉపాధ్యాయురాలు ప్రభుత్వం ఆమోదించకపోవడంతో తొలగించబడి, ఇప్పటివరకు కొత్తగా ఎవరినీ నియమించకపోవడంతో ఈ స్థితి నెలకొందని స్థానికులు తెలిపారు.ఇక ప్రభుత్వం ఒకవైపు 'మనం బడి %-% నాడు%-%నేడు' వంటి పథకాల ద్వారా విద్యను అభివృద్ధి చేస్తామని చెబుతుండగా, మరోవైపు ఈ మారుమూల గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులు ఆ పథకాల పలమును ఆస్వాదించలేకపోతుండటం దురదృష్టకరం.గిల్లాల బంధతో పాటు కుడుముల, కోరుకొండ వంటి పాఠశాలల్లో కూడా ఇలాంటి సమస్యలు ఉలిక్కిపడేలా చేస్తున్నాయి.పిల్లల భవిష్యత్తు దెబ్బతినకూడదు వెంటనే ఉపాధ్యాయుడిని నియమించాలి" అంటూ గ్రామస్తులు, తల్లిదండ్రులు విద్యాశాఖను కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే పోరాటానికి సిద్ధమవుతున్నామని గ్రామ పెద్దలు హెచ్చరిస్తున్నారు.

## పుస్తకావిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజు





**పెందుర్తి, పెన్ పవర్, జూన్ 20** : జగన్ నమ్మకం..చంద్రబాబు మోసం అనే పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానికులు పలువురు పాల్గొన్నారు.

## వినాయక స్వామిని దర్శించుకున్న పెందుర్తి మాజీ ఎమ్మెల్యే





**పెందుర్తి, పెన్ పవర్, జూన్ 20** : పార్వతి తనయుడు, ప్రధమ పూజితుడు శ్రీ వినాయక స్వామివారిని పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ దర్శించుకున్నారు. పెందుర్తి మండలం, రాజయ్యపేట గ్రామంలో శ్రీ వినాయక స్వామివారి 14వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మధుపడ నాగమణి, అంజి, యువజన విభాగా అధ్యక్షులు మొల్లంపాక దిలీప్ కుమార్, నక్క మహేష్, సర్ప గోవింద్, పిల్ల సాయి సీతారం పాత్రుడు, రాయవరపు జగన్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పలువురు పాల్గొన్నారు.

## 33 వ వార్డు 37వ వార్డుల్లో యోగాంధ్ర అవగాహన ర్యాలీ

- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్,ఫ్లోర్ లీడర్ శ్రీమతి వసంతలక్ష్మి కూటమి నాయకులు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 20** :యోగాంధ్ర విజయవంతం చేయాలని కోరుతూ 33 వార్డు లో మరియు 37 వార్డ్ లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందుగా 33 వార్డు లో కుమ్మరి వీధి సచివాలయం ఉద్యోగులు మరియు ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ లో ఎమ్మెల్యే వంశీకృష్ణ జనసేన ఫ్లోర్ లీడర్ శ్రీమతి వసంత లక్ష్మి జీకే 33 వార్డు వీధులలో ప్రచారం నిర్వ హించారు. కార్యక్రమంలో 33 వార్డు టీడీపీ అధ్యక్షులు సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు చక్రవర్తి తిరుమల దేవి పలువురు నాయకులు పాల్గొన్నారు అనంతరం 37 వార్డ్ గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద నిర్వ హించిన యోగాంధ్ర జన సమీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడు తూ సౌత్ నియోజకవర్గానికి కేటాయించిన బాక్సులలో మాత్రమే చేరుకునేలా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమం లో జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంట్రాక్టు శివప్రసాద్ రెడ్డి కూటమి అధ్యక్షుకు రవి,చిన్న సీనియర్ నాయకులు తాతాజీ,రవికుమార్,జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు,ఏపిడి పద్మ సచివాలయ సిబ్బంది,ఆర్ పి లు,కూటమి నాయకులు పాల్గొన్నారు అనంతరం జగదాంబ జంక్షన్ వద్ద ఎస్ఆర్ షాపింగ్ మాల్ వెనుక ఫుడ్ స్ట్రీట్ లో శ్రీ లక్కీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ఎమ్మెల్యే వంశీ శ్రీనివాస్ ప్రారంభించారు ఈ సంద ర్భంగా నాణ్యమైన ఆహారంతో పాటు వినియో గదారుల ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా ఉన్న తమైన క్వాలిటీ తో రుచికరంగా తయారుచేసి మరిన్ని బ్రాంచీలు ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ కార్య క్రమంలో 30 కార్పొరేటర్ అప్పల రత్నం కూటమి 30 వార్డ్ అధ్యక్షులు యజ్ఞ శ్రీ,సీ.ఎం రమణ,జనసేన పార్టీ నేత ఉమ,సతీష్ పాల్గొన్నారు

# మోడీకి జగన్ ముమ్మాటికి దత్తపుత్రుడే



- యోగాంధ్ర కోసం విశాఖ వచ్చే ప్రధాని మోడీని డిమాండ్ చేస్తున్నాం
- ఈ సారైనా విభజన హామీలపై స్పష్టత ఇస్తారా ? లేదా ?
- ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెలు మండి పోతున్నాయి ?
- ఏ మొహం పెట్టుకొని రాష్ట్రానికి మోడీ వస్తున్నారు ?
- రఫ్ఫా రఫ్ఫా నరుకుతాం వ్యాఖ్యలను జగన్ సమర్థించడం దారుణం
- ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడుగా ఉండి సమాజానికి ఏం చెప్పదలుచుకున్నారు ?
- మోడీ మద్దతు తోనే జగన్ బహిరంగంగా ఇంత విచ్చలవిడిగా అరాచకాలు చేస్తున్నారు
- వివేక హత్య నే కాదు అన్ని విషయాల్లో జగన్ కి మోడీ సపోర్ట్ ఉంది
- వైఎస్ షర్మిలా రెడ్డి ఏపీ సి.సి చీఫ్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 20** :మోడీ విశాఖకు వస్తున్నారు,పోతున్నారు ప్రధాని కాబట్టి భద్రత దృశ్యా ఎవరు ప్రశ్నించడం లేదు కానీ ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెలు మండి పోతున్నాయి,ఏ మొహం పెట్టుకొని రాష్ట్రానికి వస్తున్నారు మోడీ విభజన హామీలు ఏమయ్యా యి హామీలు ఇచ్చి 10 ఏళ్లు దాటింది,తిరుపతి వేదికగా ప్రత్యేక హెూదా హామీ ఇచ్చారు,ప్రత్యేక హెూదా విభజన హక్కు హెూదా విషయంలో మోడీ చేసింది మోసం,కనీసం మోడీ నుంచి స్పందన లేదు,మోడీ మోసం చేస్తున్న కూడా బాబు,పవన్ మద్దతు ఇస్తూనే ఉన్నారు, పోలవ రం మీద కూడా మోడీ మోసం చేశారు ఎత్తు తగ్గించి ప్రాజెక్ట్ ప్రాణం చేశారు,45 మీటర్ల నుంచి 41 తగ్గించి మోసం చేశారు,పోలవరం ఎత్తు తగ్గిస్తే అది ప్రాజెక్ట్ కాదు.ఎత్తు తగ్గిస్తే అది బ్యా రేజి అవుతుంది.విశాఖ స్టీల్ విషయంలో మోస మే ప్రైవేటీకరణ లేదు అని.ప్లాంట్ ను అమ్మేస్తు న్నారు,ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయంలో మార్పు లేదని అంటున్నారు ,ప్లాంట్ లో 4 వేల కార్మికు లను తొలగించారు,రాజధాని కడతామని అప్పులు ఇస్తున్నారు,అప్పులతో రాజధాని కట్టాల్సిన అవసరం ఏంటి మోడీ మోసం చేస్తున్నా.వెన్నుపోటు పొడుస్తున్నా బాబు పవన్ మద్దతు ఇస్తున్నారు,ఉత్తరాంధ్ర కి ప్రత్యేక ప్యాకేజీ అంటూ మోసమే ప్రజల సమస్యల పట్టింపు లేకుండా.యోగాంధ్ర అవసరమా,

జగన్ మాటలు చాలా దురదృష్టకరం,వైసిపి పార్టీకి నాయకుడిగా ఉండి ఇలా మాట్లాడకూ డదు ఇవి రెచ్చగొట్టే, హింసాత్మక వ్యాఖ్యలు - నరుకుతాం, సంపుతాం, బట్టలు ఊడదీస్తాం అంటూ జగన్ మాట్లాడటం ఏంటి ? ఇది మంచి పద్ధతి కాదు జగన్ కి మోడీ సపోర్ట్ ఉంది,వివేక హత్య నే కాదు అన్ని విషయాల్లో సపోర్ట్ ఉంది అందుకే ఆయన ఏమి చేసినా చెల్లుతుంది

అందుకే బహిరంగంగా జగన్ విచ్చలవిడిగా ఉన్నారు.

# ఆ ముగ్గురు క్రికెట్ దిగ్గజాలకు ప్రత్యేకం.. కొత్త కుర్రాడికీ?




ఆ ముగ్గురు భారత దిగ్గజ క్రికెటర్లు.. ముగ్గురూ కెప్టెన్లుగా పనిచేశారు.. ముగ్గురూ ఏదో ఒక ఫార్మాట్ లో పదివేలకు పైగా పరుగులు చేశారు.. ముగ్గురూ ఒకే రోజు అంతర్జాతీయ టెస్టు క్రికెట్ లో అడుగుపెట్టారు.. అది కూడా జూన్ 20నే కావడం విశేషం. మరి ఇదే రోజు టీమ్ ఇండియా తరఫున మరో క్రికెటర్ కూడా టెస్టు ఎంట్రీ ఇచ్చాడు. మరి ఆ దిగ్గజాల స్థాయిలోనే ఇతడూ ఎదుగుతాడని అభిమానులు భావిస్తున్నారు.

అది 1996.. అప్పటికి టి20లు పుట్టలేదు. టీమ్ ఇండియా చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఆ సమయంలో ఇద్దరు కుర్రాళ్లు టెస్టు జట్టులోకి వచ్చారు. జూన్ 20న ఇంగ్లండ్ తో ప్రఖ్యాత లార్డ్స్ లో తొలి టెస్టు ఆడారు. వారే కోల్ కతా ప్రిన్స్ సౌరభ్ గంగూలీ, కర్ణాటక ది గ్రేట్ వాల్ రాహుల్ ద్రవిడ్. విచిత్రం ఏమంటే ఈ మ్యాచ్ లో వన్ డౌన్ లో వచ్చిన సౌరభ్ గంగూలీ 131 పరుగులు చేశాడు. తొలి టెస్టులోనే, అదీ లార్డ్స్ లో సెంచరీ కొట్టాడు. ఏడో స్థానంలో దిగిన రాహుల్ ద్రవిడ్ 95 పరుగుల వద్ద ఔటై సెంచరీని చేజార్చుకున్నాడు. ఆ తర్వాతి కాలంలో వీరిద్దరూ తిరుగులేని క్రికెటర్లు అయ్యారు. కెప్టెన్లుగానూ వ్యవహరించారు. వన్డేల్లో 10 వేల పరుగులు సాధించారు. టెస్టుల్లో ద్రవిడ్ 13,288 పరుగులతో దిగ్గజంగా ఎదిగాడు. గంగూలీ 7,212 పరుగులు సాధించాడు.జూన్ 20నే అంతర్జాతీయ టెస్టు క్రికెట్ లోకి వచ్చాడు మరో దిగ్గజ విరాట్ కోహ్లి. వన్డేల్లోకి 2008లోనే ఎంట్రీ ఇచ్చినా.. టెస్టుల్లోకి రావడానికి మూడేళ్ల పట్టింది. 2011లో జరిగిన వెస్టిండీస్ టూర్ లో తొలి టెస్టు ఆడాడు. తొలి ఇన్నింగ్స్ లో 4, రెండో ఇన్నింగ్స్ లో 15 పరుగులు మాత్రమే చేశాడు. కానీ, ఆ తర్వాత గొప్ప బ్యాట్స్ మన్ గా ఎదిగాడు. టెస్టుల్లో 9,230 పరుగులు సాధించాడు. ఇటీవలే రిటైర్మెంట్ ఇచ్చాడు.పైన చెప్పుకొన్న ముగ్గురిలాగానే జూన్ 20న అంతర్జాతీయ టెస్టు క్రికెట్ లోకి అడుగుపెట్టాడు తమిళనాడుకు చెందిన సాయి సుదర్శన్. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో అదరగొట్టిన ఎడమ చేతివాటం బ్యాటర్ సాయి.. ఇంగ్లండ్ పై టెస్టు అరంగేట్రం చేశాడు. మంచి టెక్నిక్, ఓపికగా ఆడే సాయి సుదర్శన్.. భవిష్యత్ లో గొప్ప బ్యాటర్ గా ఎదుగుతాడని భావిస్తున్నారు. అదీ.. జూన్ 20కి.. నలుగురు టీమ్ ఇండియా క్రికెటర్లకు ఉన్న సంబంధం.

# ఇద్దరు సీఎంలు-ఒక ప్రాజెక్టు-కూర్చుంటే పోలా!!



రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాల్లో కీలకమైన ఘట్టానికి కేంద్రం ఎలాంటి ముగింపు ఇస్తుంది? ఎలాంటి దశ-దిశ చూపిస్తుంది? అనేది ఆసక్తికరం. తాజాగా తెరమీదికి వచ్చిన బనకచర్ల ప్రాజెక్టు కావొచ్చు. గతంలోనే ఉన్న సాగర్, శ్రీశైలం తగువులు కావొచ్చు.. వేటినైనా కేంద్రం పరిష్కరించిం దా? అంటే.. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చోటు చేసుకున్న ఇలాంటి వివాదాలను కేంద్రం ఎప్పుడూ రాజకీయ కోణంలోనే చూసిందన్నది వాస్తవం. "తెలంగాణలో అయినా.. ఏపీలో అయినా.. రాజకీయ ప్రయోజనాలు లేకుండా అడుగులు వేయడం కష్టం " అంటూ.. నిరుడు కేసీఆర్ హయాంలోనే కేంద్రం స్పష్టం చేసింది. నాడు జగన్ ప్రభుత్వం ఏపీలో తలపెట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకం అయినా.. నేడు బనకచర్ల ప్రాజెక్టు అయినా.. స్వరూపం.. సాధ్యాసాధ్యాలు కూడా ఒక్కటే. వృథాగా పోతున్న గోదావరి జలాలను.. ఒడిసి పట్టి.. కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు పారించడమే. వృథాగా పోయే నీటి విషయం అయితే.. ఎందుకు ఇంత యాగీ ఉంటుందన్నది మరోప్రశ్న. వృథాగా పోయే నీటిని తీసుకుంటే.. ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ.. ఏడాదిలో మూడు నుంచి 4 మాసాల వరకు మాత్రమే నీటి వృథా మనకు కనిపిస్తుంది. కానీ, ఇతర మాసాల్లోకి వచ్చేసరికి.. గోదావరి జలాలు ఆశించిన మేరకు కూడా ఉండడం లేదు. ఇదే అసలు చిక్కు. ఈ విషయమే అసలు వివాదానికి కారణం. "నీరు ఉన్నప్పుడు తీసుకుంటే తప్పులేదు. కానీ, లేనప్పుడు కూడా లాగేస్తారు" అనేదే తెలంగాణ వాదన. పైగా.. దిగువ రాష్ట్రంగా ఉన్న ఏపీ ప్రాజెక్టులు కట్టుకుంటే.. ఇప్పుడు ఎలా ఉన్నా.. రేపు నీటి వాటాల విషయంలో రగడలు, పంతాలకు పోయే అవకాశం ఉందని తెలంగాణ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే నాడు కేసీఆర్ కూడా రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టుకు అడ్డుపడ్డారు. నేడు బనకచర్ల వ్యవహారం తెరమీదికి వచ్చింది.ఏపీకి గేమ్ ఛేంజర్ అంటూ.. చంద్రబాబు ప్రచారం చేసుకున్నా.. తెలంగాణకు ఇది ఉరి తాడవుతుందన్న అక్కడి నేతల ప్రచారం కూడా చర్చనీయాంశమే. దీంతో ఒక్కసారి ఇరు రాష్ట్రాల మంత్రులు, ముఖ్యమంత్రులు కూర్చుని మాట్లాడుకుంటే సమస్యకు ఒక పరిష్కారం దక్కే అవకాశం ఉంటుందని అంటున్నారు పరిశీలకులు. కూర్చుని చర్చించుకుంటే తప్పులే దని.. ఎవరికి ఉన్న సందేహాలను వారు తెలుసుకునేందుకు, పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందని అంటున్నారు. ఇది చంద్రబాబు ప్రకటించిన ఓపెన్ ఆఫరే అయినా.. తెలంగాణ ఏమేరకు ముందుకు వస్తుందన్నది చూడాలి.

# 'నీ తల ఎందుకు తీయకూడదు' జగన్ పై బుచ్చయ్య చౌదరి ఫైర్

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిపై టీడీపీ మాటల దాడి కొనసాగిస్తోంది. రెండు రోజుల క్రితం పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనకు వెళ్లిన మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు.. ఆ పర్యటన సందర్భంగా వైసీపీ కార్యకర్తలు ప్రదర్శించిన పోస్టర్లపై అధికార పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా తాము 2029లో అధికారంలోకి వస్తే 'రప్పా.. రప్పా.. నరికేస్తాం' అనే పోస్టరు అత్యంత వివాదాస్పదమైన విషయం తెలిసిందే. గురువారం మీడియాతో మాట్లాడిన మాజీ సీఎం జగన్ దృష్టికి ఈ విషయాన్ని మీడియా తీసుకువెళ్లగా, పుష్పా సినిమాలో డైలాగ్ చెప్పడం కూడా తప్పేనా? అంటూ విషయాన్ని తేలిక చేసే ప్రయత్నం చేశారు. అయితే జగన్ స్పందనపైనా అధికార పార్టీ అసహనం వ్యక్తం చేస్తోంది.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ వంటి వారు మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలను తప్పుపట్టగా, టీడీపీకి చెందిన సీనియర్ ఎమ్మెల్యేలు ఘాటుగా స్పందిస్తున్నారు.

# చంద్రబాబు తలచుకుంటే జగన్ రెండు నిమిషాల్లో జైల్లో ఉంటారు

- మొదటి పేజి తరువాయి

తమను గెలిపించింది పరిపాలించడానికి, సంక్షేమం, అభివృద్ధి చేయడానికి తప్పితే కక్షసాధింపులతో ఎవరినో జైల్లో పెట్టడానికి కాదని స్పష్టం చేశారు. అయితే, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని, సాక్ష్యాధారాల ప్రకారమే ముందుకు వెళ్తామని హెచ్చరించారు. మద్యం కేసులో త్వరలో చార్జిషీట్ దాఖలు చేస్తారని, మనీలాండరింగ్ ఆరోపణలు కూడా ఉన్నాయని ఆయన పేర్కొనడం జగన్ ప్రభుత్వ హయాంలోని వ్యవహారాలపై దర్యాప్తు ముమ్మరం కానుందనడానికి సంకేతంగా కనిపిస్తోంది.

**కక్ష సాధింపులు లేవు.. కానీ చట్టం నుంచి తప్పించుకోలేరు**

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు చేపట్టదని లోకేశ్ పునరుద్ఘాటించారు. "మమ్మల్ని ప్రజలు గెలిపించింది రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడానికి. అంతేకానీ, కక్ష సాధింపులతో సమయం వృథా చేసుకోం" అని అన్నారు. అయితే, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను, చట్ట ఉల్లంఘనలను మాత్రం ఉపేక్షించేది లేదన్నారు. "చట్టం తనపని తాను చేస్తుంది. సాక్ష్యాధారాలు ఉంటే ఎవరైనా చట్టం ముందు సమానులే" అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

**ప్రధానితో భేటీ - యువతకు దిశానిర్దేశం**

ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీ గురించి లోకేశ్ తొలిసారి ప్రస్తావించారు. ఆ భేటీని 'అన్‌బిలీవబుల్'గా అభివర్ణించారు. మోదీ తన 25 ఏళ్ల రాజకీయ జీవితానుభవాలను తనతో పంచుకున్నారని తెలిపారు. "నాన్న నీడ నుంచి బయటకురా, కష్టపడు. భవిష్యత్తు యువకులదే, కష్టపడి ఎదగాలి" అని మోదీ తనకు సూచించినట్లు లోకేశ్ పేర్కొన్నారు.

**రాష్ట్ర అభివృద్ధి.. సంక్షేమానికి ప్రాధాన్యం**

గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన అభివృద్ధిని తిరిగి గాడిలో పెడతామని లోకేశ్ స్పష్టం చేశారు. "తల్లికి వందనం కార్యక్రమం దాదాపు 95 శాతం పూర్తయింది. జులై 5 కల్లా మిగిలిన సమస్యలు పరిష్కరించి 100 శాతం పూర్తి చేస్తాం. సూపర్‌సిక్స్ పథకాలను దశలవారీగా అమలు చేస్తాం" అని వివరించారు. జులై చివరి నాటికి విశాఖలో టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, అదే రోజు శాశ్వత భవన నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు రూ. 2000 కోట్లు క్లియర్ చేశామని, కార్యకర్తలపై గత ప్రభుత్వంలో పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఇంగ్లీష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజు ఎంతో దూరం లేదు

పెన్ పవర్ డెస్క్:ఆంగ్ల భాషను వలసవాద బానిసత్వానికి ప్రతీకగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అభివర్ణించారు. భవిష్యత్తులో ఇంగ్లీష్ మాట్లాడేవారే సిగ్గుపడే పరిస్థితి వస్తుందని, ప్రజలే ఆ భాషను తిరస్కరించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. భారతీయ సంస్కృతి, వారసత్వాలకు స్థానిక భాషలే నిజమైన గుర్తింపునిస్తాయని, విదేశీ భాషల స్థానాన్ని అవి భర్తీ చేయాలని ఆకాంక్షించారు.

నిన్న ఢిల్లీలో ఐఏఎస్ అధికారి అశుతోష్ అగ్నిహోత్రి హిందీలో రచించిన 'మై బూంద్ హూ.. ఖుద్ సాగర్ హూ' (నేను నీటి బిందువునే కాదు.. సముద్రాన్ని కూడా) అనే పుస్తకావిష్కరణ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి, సంస్కృతికి, చరిత్రకు, మతానికి సంబంధించిన విషయాలను అర్థం చేసుకోవడానికి ఏ విదేశీ భాష సరిపోదని అన్నారు. అసంపూర్ణమైన విదేశీ భాషలతో 'సంపూర్ణ భారతం' అనే భావనను ఊహించలేమని ఆయన స్పష్టం చేశారు.

స్థానిక భారతీయ భాషలే దేశ ఉనికికి కీలకమని నొక్కిచెప్పిన అమిత్ షా, ఆంగ్లం మాట్లాడే వారు త్వరలోనే ఇబ్బందిపడే సమాజం ఏర్పడుతుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఆంగ్లాన్ని వలసవాద బానిసత్వపు గుర్తుగా భావించి, దాన్ని వదిలించుకుంటారని ఆయన జోస్యం చెప్పారు.

కాగా, హిందీని బలవంతంగా రుద్దడాన్ని, నూతన విద్యావిధానంలో భాగంగా ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని (స్థానిక భాష, ఆంగ్లం, హిందీ) తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం సహా కొన్ని విపక్ష పాలిత రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడడం కూడా నేరమే... అది మర్చిపోవద్దు

- మొదటి పేజి తరువాయి

పదవుల్లో ఉన్నవారు మరింత జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు.ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించేలా ప్రవర్తించే అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపాలని పోలీసులకు ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని, అవసరమైతే రౌడీషీట్లు తెరిచి అలాంటి వారిని అదుపులోకి తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం

- మొదటి పేజి తరువాయి

యోగా పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. "యోగాను నిత్యం ఆచరిద్దాం. మన జీవన విధానంలో అంతర్భాగంగా మార్చుకుందాం. విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నుంచే దీనికి నాంది పలుకుదాం" అని ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి అన్నారు. యోగా సాధన ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

"ప్రధాని నరేంద్ర మోదీ గారి సమక్షంలో విశాఖ ఆర్కే బీచ్ లో జరుగనున్న యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం. అలాగే రాష్ట్రంలో వాడవాడలా యోగా సాధనతో సరికొత్త రికార్డు సృష్టిద్దాం" అని ఆయన దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. వారసత్వంగా మనకు అందిన ఈ యోగా విద్యను మనమంతా ఆచరించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# జగన్ పర్యటన సందర్భంగా మృతి చెందిన సింగయ్య కుటుంబానికి రూ. 10 లక్షల చెక్ అందించిన అంబటి

- మొదటి పేజి తరువాయి

అంబటి రాంబాబు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు వెంగళాయపాలెంలోని సింగయ్య నివాసానికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా, పార్టీ అధినేత వైఎస్ జగన్ ప్రకటించిన రూ. 10 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును సింగయ్య భార్యకు అందజేశారు.

ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ, "సింగయ్య వైసీపీ కార్యకర్త, జగన్ అభిమాని. జగన్ పర్యటనలో కారు ప్రమాదం కారణంగా ఆయన మరణించడం బాధాకరం. ఈ విషయం తెలిసిన వెంటనే జగన్ స్పందించి, సింగయ్య కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆ చెక్కును ఆయన భార్యకు అందించాం. పార్టీ అన్ని విధాలా ఆ కుటుంబానికి అండగా ఉంటుంది" అని తెలిపారు.

సింగయ్య మృతిని కూడా కూటమి ప్రభుత్వం రాజకీయం చేయాలని చూసిందని అంబటి మండిపడ్డారు. "జగన్ పర్యటనలో పాల్గొన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారు. ఎన్ని కేసులు పెట్టినా మేం భయపడం, వాటిపై న్యాయపోరాటం చేస్తాం. అయితే, మా పార్టీ నాయకులను గానీ, కార్యకర్తలను గానీ పోలీసులు అన్యాయంగా నిర్బంధిస్తే చూస్తూ ఊరుకోబోం" అని హెచ్చరించారు. వైఎస్ జగన్ పర్యటనకు ప్రజలు రాకుండా అడ్డుకోవాలని ప్రభుత్వం పోలీసుల ద్వారా కుట్ర పన్నిందని, అయినప్పటికీ వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారని ఆయన పేర్కొన్నారు.

# 60 యుద్ధ విమానాలతో ఇరాన్ లో నిప్పుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్... వందలమంది మృతి

- మొదటి పేజి తరువాయి

ఇరు దేశాల మధ్య ఈ ఘర్షణ వాతావరణం రెండో వారంలోకి ప్రవేశించింది. ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా నిరోధించడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ మొదటి నుంచి వాదిస్తోంది. అయితే, తమ అణు కార్యక్రమం కేవలం శాంతియుత ప్రయోజనాల కోసమేనని ఇరాన్ పునరుద్ఘాటిస్తోంది. ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఇరాన్ కూడా క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో, యూరోపియన్ దేశాలు దౌత్య మార్గాల ద్వారా ఇరాన్‌ను శాంతియుత చర్చలకు తీసుకురావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ విషయంలో తమ దేశం జోక్యంపై రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకుంటామని సంకేతాలిచ్చారు.

ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) వెల్లడించిన వివరాల ప్రకారం, 60కి పైగా యుద్ధ విమానాలు, సుమారు 120 శక్తివంతమైన ఆయుధాలతో ఈ దాడులు జరిగాయి. టెహ్రాన్ పరిసర ప్రాంతాల్లోని పలు క్షిపణి తయారీ కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నారు. వీటిని ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన కీలక పారిశ్రామిక ప్రాంతాలుగా ఐడీఎఫ్ అభివర్ణించింది. క్షిపణి విడిభాగాలు, రాకెట్ ఇంజన్ల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాల ఉత్పత్తి కేంద్రాలపై దాడులు కేంద్రీకరించినట్లు తెలుస్తోంది. టెహ్రాన్‌లోని ఎస్పీఎన్‌డీ ప్రధాన కార్యాలయ భవనాన్ని ఈ ఆపరేషన్‌లో విజయవంతంగా ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది.

"క్షిపణి విడిభాగాల ఉత్పత్తికి సంబంధించిన సైనిక పారిశ్రామిక ప్రాంతాలు, రాకెట్ ఇంజన్ల తయారీకి వాడే ముడిపదార్థాల ఉత్పత్తి కేంద్రాలపై దాడి చేశాం. ఇరాన్ అణ్వాయుధ ప్రాజెక్టును దెబ్బతీసే చర్యల్లో భాగంగా, టెహ్రాన్‌లోని ఎస్పీఎన్‌డీ ప్రధాన కార్యాలయ భవనంపై కూడా దాడి చేయడం జరిగింది" అని ఐడీఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది.

ఎస్పీఎన్‌డీ సంస్థ ఇరాన్ సైనిక సామర్థ్యానికి అవసరమైన అధునాతన సాంకేతికతలు, ఆయుధాల పరిశోధన, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమ రూపశిల్పిగా పేరుగాంచిన ఫఖ్రి జాదే 2011లో ఈ సంస్థను స్థాపించారు. తాజా పరిణామాలతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం మరింతగా ముసురుకుంది.

# ఆంగ్ల భాషపై అమిత్ షా వ్యాఖ్యలు.. స్పందించిన రాహుల్ గాంధీ

పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ విద్యార్థులకు ఆంగ్ల భాషా నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రపంచ వేదికపై పోటీ పడాలనుకునే ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం ఎంతో కీలకమని, ఇది వారి సాధికారతకు చిహ్నమని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాహుల్ గాంధీ ఈ విధంగా స్పందించారు.ఆంగ్ల భాష నేర్చుకోవడం సిగ్గుపడాల్సిన విషయం కాదని రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, మెరుగైన ఉపాధి అవకాశాలను కూడా ఆంగ్ల భాష కల్పిస్తుందని ఆయన తెలిపారు. మాతృభాషకు ఎంత ప్రాధాన్యత ఉందో, ప్రస్తుత ప్రపంచంలో రాణించడానికి ఆంగ్లానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉందని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థికి మాతృభాషతో పాటు ఆంగ్లంలో కూడా తర్ఫీదు ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు.ఈ సందర్భంగా బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లపై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, సమాజంలో సమానత్వాన్ని సాధించడం ఆ రెండు సంస్థలకు ఇష్టం లేదని ఆయన ఆరోపించారు. అందుకే వారు విద్యార్థులను విద్యకు దూరం చేయాలనే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.

దేశంలోని ప్రతి భాషకు దాని సొంత ఆత్మ, సంస్కృతి, జ్ఞాన సంపద ఉన్నాయని, వాటన్నింటినీ మనం గౌరవించాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అయితే, అదే సమయంలో ప్రపంచంతో సమర్థవంతంగా పోటీ పడేందుకు వీలుగా ఆంగ్ల విద్యను కూడా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు.ఒక కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని వ్యాఖ్యానించారు. మన దేశాన్ని, సంస్కృతిని, మతాన్ని అర్థం చేసుకోవడానికి ఏ పరాయి భాషా సరిపోదని, విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించారు.

# 'యోగాంధ్ర'తో ప్రపంచం ఏపీ వైపు చూస్తోంది...

- మొదటి పేజి తరువాయి

ప్రధాని మోదీ అభినందించారు. ఏపీ నేతల సమష్టి కృషి, పనితీరు అద్భుతంగా ఉన్నాయని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రం సరికొత్త రికార్డులను సృష్టిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు.

అంతకుముందు, యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ శుక్రవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తదితరులు ఘన స్వాగతం పలికారు.విమానాశ్రయం నుంచి ప్రధాని నేరుగా ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని, అక్కడి నుంచి నౌకాదళ అతిథిగృహానికి వెళ్లారు. ఈ రాత్రి ఆయన అక్కడే బస చేస్తారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం విశాఖపట్నం ఆర్కే బీచ్ రోడ్డులో నిర్వహించే భారీ యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని యోగాసనాలు వేయనున్నారు. కార్యక్రమాలు ముగిసిన అనంతరం, ఉదయం 11:50 గంటలకు ఆయన ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖ నగరంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## విశాఖలో గవర్నర్‌తో మంత్రి లోకేశ్ భేటీ... 'యోగాంధ్ర'కు సర్వం సిద్ధం

- మొదటి పేజి తరువాయి

చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి, మంగళగిరి శాలువాతో సత్కరించారు. అనంతరం, తన యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన పుస్తకాన్ని మంత్రి లోకేశ్ గవర్నర్ నజీర్‌కు అందజేశారు.శనివారం (జూన్ 21) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో 'యోగాంధ్ర' పేరిట భారీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ప్రపంచ రికార్డు లక్ష్యంగా సుమారు 5 లక్షల మందితో ఈ యోగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు పూర్తి చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా పాల్గొంటున్న నేపథ్యంలో, 'యోగాంధ్ర'పై జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తి నెలకొంది. ప్రధాని వస్తుండడంతో ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత చేకూరింది. ఈ బృహత్తర కార్యక్రమ ఏర్పాట్లను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. విశాఖ నగరం ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.

# భారత్ దెబ్బకు విలవిల... ఒప్పుకున్న పాకిస్థాన్ ఉప ప్రధాని

- మొదటి పేజి తరువాయి

భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా రావల్పిండి, పంజాబ్ ప్రావిన్స్‌లోని తమ రెండు కీలక వైమానిక స్థావరాలపై దాడులు జరిగాయని ఆయన అంగీకరించారు. ఈ దాడుల తీవ్రతతోనే అమెరికా, సౌదీ అరేబియా జోక్యం కోరి కాల్పుల విరమణకు సిద్ధపడ్డామని ఒక టీవీ న్యూస్ షోలో దార్ బహిరంగంగా వెల్లడించారు.పాకిస్థాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ మాట్లాడుతూ, "దురదృష్టవశాత్తూ, తెల్లవారుజామున 2:30 గంటలకు భారత్ మరోసారి క్షిపణి దాడులు చేసింది. రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్‌బేస్, పంజాబ్ ప్రావిన్స్‌లోని షోర్‌కోట్ ఎయిర్‌బేస్ (పీఏఎఫ్ బేస్ రఫీకిగా ప్రసిద్ధి) లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఈ ఘటన జరిగిన 45 నిమిషాల్లోనే సౌదీ యువరాజు ఫైసల్ నాకు ఫోన్ చేశారు. అప్పటికే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో నేను జరిపిన సంభాషణ గురించి ఆయనకు తెలిసిందని చెప్పారు. భారత్ దాడులు ఆపితే, పాక్ కూడా ఆపడానికి సిద్ధంగా ఉందని భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌కు తెలియజేయడానికి తనకు అధికారం ఉందా అని అడిగారు. నేను సరే సోదరా, మీరు మాట్లాడవచ్చు అని చెప్పాను.

ఆ తర్వాత ఆయన మళ్లీ ఫోన్ చేసి, జైశంకర్‌కు ఈ విషయం తెలియజేశానని చెప్పారు" అని వివరించారు.నూర్ ఖాన్ ఎయిర్‌బేస్ పాకిస్థాన్ అత్యంత కీలకమైన సైనిక స్థావరాల్లో ఒకటి. ఇక్కడ వాయుసేన కార్యకలాపాలతో పాటు వీఐపీ రవాణా యూనిట్లు కూడా ఉన్నాయి. ఇది రావల్పిండి, ఇస్లామాబాద్ నగరాల మధ్య ఉంది. రావల్పిండి పాక్ సైనిక ప్రధాన కార్యాలయం కాగా, ఇస్లామాబాద్ రాజకీయ అధికార కేంద్రం. ఇక పీఏఎఫ్ బేస్ రఫీకి పాకిస్థాన్ ప్రధాన ఫైటర్ ఎయిర్‌బేస్‌లలో ఒకటిగా పనిచేస్తుంది. ఇక్కడ చైనా తయారీ జేఎఫ్-17 ఫైటర్ జెట్లు, ఫ్రెంచ్ నిర్మిత మిరాజ్ 5 ఫైటర్లు, అలౌట్ హెలికాప్టర్లు వంటి అనేక యుద్ధ విమానాలు ఉన్నాయి.

# ఐపీఎల్ నుంచి బయటకు రాలేదా.. నిర్లక్ష్యపు షాట్‌తో డకౌటైన సాయి సుదర్శన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో అద్భుతమైన ఫామ్ కారణంగా ఇంగ్లాండ్ తో జరుగుతున్న తొలి టెస్టులో సాయి సుదర్శన్ చోటు దక్కించుకున్నాడు. లీడ్స్ వేదికగా శుక్రవారం (జూన్ 20) ప్రారంభమైన తొలి టెస్ట్ లో అభిమన్యు ఈశ్వరన్ ను కాదని ఈ తమిళనాడు కుర్రాడిని జట్టులోకి తీసుకోవడం కాస్త ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే ఫామ్ లో ఉన్న కారణంగా సాయి సుదర్శన్ పై అందరికీ ఆడతాడనే నమ్మకాలున్నాయి. కానీ సుదర్శన్ మాత్రం తన అరంగేట్ర మ్యాచ్ లో పరుగుల ఖాతా తెరవకుండానే డకౌటయ్యాడు. సుదర్శన్ నిర్లక్ష్యపు షాట్ తో ఔట్ కావడం విమర్శలకు గురి చేస్తోంది. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ లెగ్ సైడ్ వేసిన బంతిని సాయి సుదర్శన్ ఫ్లిక్ షాట్ ఆడబోయాడు. టైమింగ్ సరిగా కుదరక షాట్ మిస్ అవ్వడంతో బంతి బ్యాట్ ఎడ్జ్ తీసుకొని వికెట్ కీపర్ చేతుల్లో పడింది. దూరంగా వెళ్తున్న బంతిని జెమీ స్మిత్ అద్భుతంగా డైవ్ చేసి పట్టుకున్నాడు. ఐపీఎల్ లో ఇలాంటి ఫ్లిక్ షాట్స్ ఆడి పరుగులు రాబట్టిన సుదర్శన్ కు టెస్టుల్లో వర్కౌట్ కాలేదు. రిస్క్ కావడంతో సాధారణంగా టెస్టుల్లో ఫ్లిక్ షాట్స్ ఆడడానికి

బ్యాటర్లు సాహసం చేయరు. కానీ సుదర్శన్ షాట్ సెలక్షన్ విమర్శలు తీసుకొని వస్తుంది. రెండో ఇన్నింగ్స్ లో ఆడకపోతే సుదర్శన్ రెండో టెస్టుకు చోటు కోల్పోయే ప్రమాదం ఉంది.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే లంచ్ సమయానికి భారత్ 2 వికెట్ల నష్టానికి 92 పరుగులు చేసింది. క్రీజ్ లో ఓపెనర్ జైశ్వాల్ (42), కెప్టెన్ శుభమాన్ గిల్ (0) ఉన్నారు. రాహుల్ 42 పరుగులు చేసి రాణించగా.. అరంగేట్ర టెస్టులో సాయి సుదర్శన్ డకౌటయ్యాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో స్టోక్స్, కార్స్ తలో వికెట్ తీసుకున్నారు.

# స్మిత్ ఔట్..19 ఏళ్ళ కుర్రాడు ఎంట్రీ: 53 టెస్టుల తర్వాత జట్టులో స్థానం కోల్పోయిన లాబుస్చాగ్నే



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా స్టార్ ఆటగాడు.. టెస్ట్ స్పెషలిస్ట్ మార్నస్ లాబుస్చాగ్నేకు ఆసీస్ సెలక్టర్లు షాక్ ఇచ్చారు. వెస్టిండీస్ తో జూన్ 25 నుంచి జరగబోయే టెస్ట్ సిరీస్ కు ఆస్ట్రేలియా స్క్వాడ్ నుంచి తప్పించారు. నాలుగేళ్ళుగా ఆసీస్ జట్టులో రెగ్యులర్ గా ఉంటూ ఎన్నో కీలక ఇన్నింగ్స్ లు ఆడిన మార్నస్ పై ఫైనల్ గా సెలక్టర్లు కొరడా ఝులిపించారు. రెండేళ్లుగా లాబుస్చాగ్నే పేలవ ఫామ్ తో ఇబ్బంది పడుతున్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ ఫైనల్లో రెండు ఇన్నింగ్స్ (17,22) ల్లో విఫలం కావడంతో అతడిని జట్టులో కొనసాగించటానికి ఆసీస్ సెలక్టర్లు ఆసక్తి చూపించలేదు. "మార్నస్ ఫామ్ లోకి రావాల్సిన అవసరం ఉంది. అతని ఫామ్ ఆశించిన స్థాయిలో లేదు. అతని నైపుణ్యానికి విలువనిస్తూనే ఉంటాము. అతను సవాలును సానుకూలంగా అధిగమించాలని ఆశిస్తున్నాం". అని చీఫ్ సెలక్టర్ బెయిలీ అన్నాడు. లాబుస్చాగ్నే ఓవర్ల గా తన టెస్ట్ కెరీర్ లో 104 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో 46.19 సగటుతో 4436 పరుగులు చేశాడు. వీటిలో 11 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2023లో మాంచెస్టర్‌లో జరిగిన యాషెస్ సిరీస్ తర్వాత అతను ఒక్క టెస్ట్ సెంచరీ కూడా చేయలేదు. చివరి నాలుగు టెస్టుల్లో అతని యావరేజ్ 25 మాత్రమే ఉంది. లాబుస్చాగ్నేతో పాటు స్టీవ్ స్మిత్ తొలి టెస్టుకు ఎంపిక కాలేదు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ ఫైనల్లో బవుమా క్యాచ్ అందుకునే క్రమంలో స్మిత్ చేతి వెలికి గాయమైంది. దీంతో స్మిత్ తొలి టెస్టుకు అందుబాటులో ఉండడం లేదు. రెండో టెస్టులో స్మిత్ ఆడే అవకాశం ఉంది. 51 టెస్టుల తర్వాత స్మిత్ ఒక టెస్ట్ మ్యాచ్ కు దూరం కావడం ఇదే తొలిసారి. ఆస్ట్రేలియా స్క్వాడ్ విషయానికి వస్తే స్మిత్,లాబుస్చాగ్నే స్థానాల్లో 19 ఏళ్ల సామ్ కాన్స్టాస్, జోష్ ఇంగ్లిస్‌లను సెలక్ట్ చేశారు. భారత్ తో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కాన్స్టాస్ అదరగొట్టాడు. బుమ్రా బౌలింగ్ లో ఎటాకింగ్ షాట్స్ ఆడుతూ దూకుడు చూపించాడు. మరోవైపు ఇంగ్లిస్ ఇటీవలే సూపర్ ఫామ్ లో ఉన్నాడు. బ్యాకప్ వికెట్ కీపర్ గాను జట్టులో కొనసాగుతాడు.

**ఆస్ట్రేలియా టెస్ట్ జట్టు:**

పాట్ కమ్మిన్స్ (కెప్టెన్), సామ్ కాన్స్టాస్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లాబుస్చాగ్నే, కామెరాన్ గ్రీన్, స్టీవ్ స్మిత్, జోష్ ఇంగ్లిస్, ట్రావిస్ హెడ్, అలెక్స్ కారీ, బ్యూ వెబ్‌స్టర్, మిచెల్ స్టార్క్, సీన్ అబాట్, స్కాట్ బోలాండ్, జోష్ హాజిల్‌వుడ్, నాథన్ లియాన్, మాట్ కుహ్నేమాన్

# IPL గెలిచింది.. డొమెస్టిక్ క్రికెట్ ఓడింది: అభిమన్యు ఈశ్వరన్‌కు జట్టులో చోటు దక్కకపోవడంతో BCCI పై విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:** డొమెస్టిక్ క్రికెట్?లో పరుగుల వరద పారిస్తున్నా టాలెంటెడ్ బ్యాటర్ అభిమన్యు ఈశ్వరన్?కు మరోసారి నిరాశ ఎదురైంది. టీమిండియా తరుఫున టెస్ట్ క్రికెట్?లో అరంగ్రేటం చేసేందుకు ఎంతో కాలంగా ఎదురు చూస్తోన్న ఈ బెంగాల్ బ్యాటర్?కు మరోసారి నిరీక్షణ తప్పలేదు. ఇంగ్లాండ్?తో జరుగుతోన్న ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్?కు భారత జట్టులో అభిమన్యు ఈశ్వరన్?కు చోటు దక్కింది. కానీ శుక్రవారం (జూన్ 20) లీడ్స్ వేదికగా ప్రారంభమైన తొలి టెస్టు ప్లేయింగ్ లెవన్?లో ఈశ్వరన్?కు స్థానం దక్కలేదు. ఈశ్వరన్ స్థానంలో ఐపీఎల్ 2025 పరుగుల వీరుడు సాయి సుదర్శన్ వైపు బీసీసీఐ మొగ్గు చూపింది. దీంతో భారత్ తరుఫున టెస్ట్ అరంగ్రేటం కోసం ఏండ్లుగా ఎదురుచూస్తోన్న ఈశ్వరన్?కు మళ్లీ నిరాశే ఎదురైంది. అయితే.. ఈశ్వరన్ స్థానంలో జట్టుకు ఎంపికైన సాయి సుదర్శన్ తొలి టెస్ట్ ఫస్ట్ ఇన్సింగ్స్?లో డకౌట్ కావడంతో బీసీసీఐపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఐపీఎల్?లో రాణించిన ప్లేయర్లకే బీసీసీఐ జట్టులో అవకాశాలు ఇస్తుందని.. దేశవాళీ క్రికెట్?లో టన్నుల కొద్ది పరుగులు చేసిన బీసీసీఐ పట్టించుకోదని నెటిజన్లు విమర్శిస్తున్నారు.భిమన్యు ఈశ్వరన్ కు జట్టులో చోటు దక్కకపోవడంతో 'మరోసారి ఐపీఎల్ గెలిచింది.. దేశవాళీ క్రికెట్ ఓడిపోయింది" అని ఓ నెటిజన్ బీసీసీఐ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. సాయి సుదర్శన్ మంచి ఆటగాడే కానీ ఎంతో కాలంగా జట్టులో స్థానం కోసం ఎదురుచూస్తోన్న అభిమన్యు ఈశ్వరన్ కు ఒక్కసారి అవకాశం ఇవాల్సిందని మరికొందరు కామెంట్ చేస్తున్నారు.కాగా, 29 ఏళ్ల ఈశ్వరన్ 2022లో బంగ్లాదేశ్ పర్యటనలో తొలిసారిగా భారత జట్టుకు ఎంపిక అయ్యాడు. కానీ అతడికకి ఒక్క మ్యాచులో కూడా ఆడే అవకాశం దక్కలేదు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి కూడా టీమిండియాకు ఎంపిక అయ్యాడు. కానీ ఇక్కడ కూడా సేమ్ అదే సీన్. ఒక్క మ్యాచులో కూడా ప్లేయింగ్ లెవన్?లో చోటు దక్కలేదు. ఇప్పుడు ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ కు కూడా సెలెక్ట్ అయ్యాడు. తొలి టెస్ట్ లో ఆడే ఛాన్స్ రాలేదు. మరీ మిగిలిన నాలుగు మ్యాచుల్లోనైనా ఈశ్వరన్?కు చోటు దక్కుతుందో లేదో చూడాలి.




ఆకాంక్ష శర్మ గ్లామర్ మరియు గ్రేస్ ప్రసరిస్తుంది

# ప్రియాంక చోప్రాతో మహేష్ రొమాన్స్!



గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా- సూపర్ స్టార్ మహేష్ రొమాన్స్ కి ఛాన్స్ ఉందా? ఆ ఛాన్స్ రాజమౌళి తీసు కునే తీసుకుంటున్నాడా? అంటే అవుననే చిన్న లీక్ అందుతుంది. సాధారణంగా రాజమౌళి సినిమాల్లో రొమాన్స్ కనిపించదు. ఉన్నా? ఉన్నాదా? లేదా? అన్నట్లే ఉంటుంది. అంటే బాహుబలిలో ప్రభాస్-తమన్నా మధ్య చెరువు గట్టున సాగిన రొమాన్స్ లా. జక్కన్న సినిమాల్లో అశ్లీల సన్నివేశాలకు ఛాన్స్ ఇవ్వరు. ఆయన ఫోకస్ అంతా పాత్రలు..కథపైనే పెట్టి పనిచేస్తాడు. అవసరమైతే అర గంట సినిమా నిడివి పెంచు తానంటాడు తప్ప! బోల్డ్ సన్నివేశాలు తనవల్ల కాదంటాడు. బాహుబలి, ఆర్ ఆర్ ఆర్ ద్వారా ఆ విషయం అర్దమైంది. అంతకు ముందు తీసిన సినిమాల్లో కూడా ఎలాంటి రొమాన్స్ ఉండదు. కానీ ఎస్ ఎస్ ఎంబీ 29 లో మాత్రం హీరో-హీరోయిన్ మధ్య రొమాన్స్ డిమాండ్ చేస్తోందిట. అఫ్రికన్ బ్యాక్ డ్రాప్ లో సాగే స్టోరీ కావడం.. కథ చాలా వరకూ అడవిలో సాగుతుంది. పైగా అడ్వెంచర్ థ్రిల్లర్ . సోలోగా సాగే కౌబోయ్ ప్రయాణంలో మెరుపులా తారసపడిన ప్రియాంక మధ్య పరిచయ సన్నివే శాల్లోనే కొంత రొమాన్స్ రాసినట్లు లీకులందుతున్నాయి. కథ తయారీలో రాజేంద్ర ప్రసాద్ ఇలా ఉండా లని డిజైన్ చేసారుట. పెద్దాయన అంత క్లారిటీ రాసారంటే? రాజమౌళి కూడా నో ఛాన్స్ అనే అవకాశం ఉండదు. కన్విన్స్ అయి తీసే అవకాశం ఉంటుంది. సీన్స్ విషయంలో రాజమౌళి రాజీ పడరు. కానీ రొమాంటిక్ సన్నివేశాలంటే కాస్త తెగించి తీయాల్సి ఉంటుంది. ఈ సినిమా ద్వారా కొన్ని రూల్స్ ను రాజమౌళి బ్రేక్ చేయక తప్పేలా లేదు. ఇప్పటికే రెండు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం థర్డ్ షెడ్యూల్ జరుగుతుంది. తదుపరి కెన్యా పయనం ఉంటుంది.



ట్రిప్తీ డిమ్రీ: బాలీవుడ్‌ను ఆక్రమిస్తున్న కొత్త యుగం ఫ్యాషన్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com